# గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా పనిచేయండి

-సిపిఐ జిల్లా కార్యదర్శి దండి



2లో

www.prajapaksham.in
ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
ఆదివారం | 21 | డిసెంబర్ | 2025
పేజీలు : 8

# ఖమ్మం ఆర్టీవో కార్యాలయంపై ఏసిబి దాడి




**-అదుపులో 15 మంది ఏజెంట్లు**
**-రూ. 70వేల నగదు స్వాధీనం**

ప్రజాపక్షం/ ఖమ్మం బైపాస్ రోడ్డు : ఖమ్మం ఆర్టీవో కార్యాలయానికి సంబంధించి కొద్ది రోజులుగా భారీ వసూళ్లపై పలు ఆరోపణలు వినవస్తున్నాయి. ఖమ్మం

మిగతా 2లో..

## నష్టం చేసే నాయకుల పట్ల

# అప్రమత్తంగా ఉండాలి



**-గాంధీ పేరు తొలగించడం దేశ ద్రోహమే**
**- బిజెపికి చోటివ్వని ఖమ్మం**
**-నాగండ్ల దీపక్ చౌదరి బాధ్యతల స్వీకరణ సభలో మంత్రి తుమ్మల**

ప్రజాపక్షం/ ఖమ్మం : కాంగ్రెస్ పార్టీలో ఉండి కాంగ్రెస్ పార్టీకి నష్టం చేసే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. కొంత మంది పార్టీలో ఉండి పదవులు అనుభవిస్తూ పార్టీ విజయాలను అడ్డుకున్నారని కొన్ని గ్రామాల్లో నేతల వైఖరి

మిగతా 2లో..

## ఆదర్శవంతంగా

# పాలన సాగించాలి : కూనంనేని



**- సిపిఐలో చేరిన కోడిపుంజులవాగు సర్పంచ్**

**ప్రజాపక్షం/పాల్వంచ** : ప్రజలు మెచ్చే రీతిలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం, గ్రామాభివృద్ధిలో ఆదర్శంగా పాలన కొనసాగించాలని ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు అన్నారు. మండల పరిధి కోడిపుంజుల వాగు సర్పంచ్ అజ్మీరా మహేశ్వరి శ్రీనివాస్ కూనంనేని సాంబశివరావు సమక్షంలో శనివారం సిపిఐ లో చేరారు. ఈ సంధర్భంగా వారిని ఎర్ర కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. నియోజకవర్గంలో ఎంఎల్ఏ కూనంనేని చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరామని సర్పంచ్ మహేశ్వరి చెప్పారు. అనంతరం కూనంనేని మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా గ్రామ పంచాయితి పాలన సాగించాలన్నారు. రాగాద్వేషాలకు అతీతంగా పారదర్శకంగా పంచాయితీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. పేదల పక్షాన పోరాడే సిపిఐ లోకి రావటం అభినందనీయమన్నారు. ప్రజల పక్షాన చేపట్టే ప్రతీ మంచిపని వెనకాల సిపిఐ అండదండలు ఉంటాయని స్పష్టం చేశారు. సర్పంచ్ మహేశ్వరి చేరికతో స్థానిక సంస్థలల్లో మరింత బలం చేకూరిందన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లాకార్యదర్శి ఎస్కే. సాబీర్‌పాషా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచందర్‌రావు, నాయకులు గుండాల నాగరాజు, మ్నెం వెంకన్న, అజ్మీరా రాములు నాయక్, అజ్మీరా శ్రీనివాస్ నాయక్, బదావత్ రాంజీ, గుగులోత్ రాములు, బదావత్ లక్పతి, బానోత్ చందు, అజ్మీరా బాలు, క్రిష్ణ, తేజావత్ రమేష్, లచ్చిరాం తదితరులు పాల్గొన్నారు.

# యడవల్లికి కన్నీటి వీడ్కోలు

-పాడె మోసిన మంత్రి పొంగులేటి





2లో

## గిరిప్రసాద్ భవన్ పునర్ నిర్మాణ పనులను పరిశీలించిన కూనంనేని





2లో

# నష్టం చేసే నాయకుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

(మొదటిపేజీ తరువాయి)
కారణంగానే పార్టీ ఓటమి చెందిందని ఆయన అన్నారు. నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా నియమితులైన నాగండ్ల దీపక్ చౌదరి పదవి స్వీకారోత్సవ కార్యక్రమం శనివారం తుమ్మల క్యాంపు కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో తుమ్మల మాట్లాడుతూ ఉపాధి హామీ పథకానికి ఉన్న మహాత్మ గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును మార్చి గాంధీ పేరును తొలగించడం దేశ ద్రోహమేనన్నారు. ఈ దేశం కోసం గాంధీ చేసిన సేవలు గుర్తుచుకోవాలని తుమ్మల తెలిపారు. ఈ దేశం కోసం తుపాకీ తూటాలకు బలై ప్రాణత్యాగం చేసిన మహనీయుడు మహాత్మ గాంధీ అని ఆయన తెలిపారు. ఖమ్మం జిల్లా ప్రజలు బిజెపికి చోటివ్వకుండా సరైన రీతిలో సమాధానం చెప్పారని ఈ సందర్భంగా బిజెపికి చోటివ్వని ఖమ్మం ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు మంచి విజయాన్ని అందించారని ఈ ఫలితాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనకు గీటురాయిగా నిలిచాయన్నారు. ఖమ్మంలో అరాచకం, అవినీతి లేని ప్రశాంతమైన పాలన సాగుతుందని ఖమ్మం ప్రజలు ఏమి ఆశించారో ఆ ఆశలకు అనుగుణంగా కార్యక్రమాలు చేపదుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ, గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, మాజీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మహిళా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, ఏఎంసి ఛైర్మన్ యరగర్ల హన్మంతరావు, మాజీ ఛైర్మన్ మానుకొండ రాధాకిషోర్, కార్పొరేటర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం ఆర్టీవో కార్యాలయంపై ఏసిబి దాడి

(మొదటిపేజీ తరువాయి)
ఆర్టీవో కార్యాలయాన్ని కొందరు ఏజెంట్లు శాసిస్తున్నారన్న వార్తల నేపథ్యంలో శనివారం ఏసిబి అధికారులు దాడులు నిర్వహించారు. ఏసిబి డిఎస్‌పి రమేష్ నేతృత్వంలో జరిగిన దాడుల్లో ఏజెంట్ల వద్ద నుంచి రూ. 70వేల నగదు, పలు డాక్యుమెంట్లు, ఆర్‌సి పుస్తకాలు, డ్రైవింగ్ లైసెన్స్ కాపీలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. రవాణా శాఖ కార్యాలయంలోని ల్యాప్‌టాప్, మొబైల్స్ తో పాటు డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నారు. కొందరు ఏజెంట్లు అర్హతలు లేని వారికి డ్రైవింగ్ లైసెన్స్‌లు ఇప్పించడంతో పాటు పలు కేసులను పరిష్కరించే క్రమంలో పెద్ద మొత్తంలో వసూళ్లు చేస్తున్నారన్న ఆరోపణలు వినవస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే 15 మంది ప్రైవేటు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా డిఎస్‌పి రమేష్ మాట్లాడుతూ పని చేయడం అధికారుల విధి అని ఈ పనికి లంచం అడిగితే ఏసిబికి ఫిర్యాదు చేయాలని ఆయన సూచించారు. ప్రజల్లో అవినీతి నిరోధక పట్ల అవగాహన కల్పించేందుకు డిసెంబర్ మూడు నుంచి తొమ్మిది వరకు వారోత్సవాలను నిర్వహించామని ఆయన తెలిపారు. ఏసిబి దాడులతో ఆర్టీవో కార్యాలయంలోని అధికారులు ఒక్కసారిగా కంగుతిన్నారు.

# యడవల్లికి కన్నీటి వీడ్కోలు



ప్రజాపక్షం/కూసుమంచి: రాజకీయం అంటే కేవలం పదవులు...అధికార దర్పం మాత్రమే కాదు...అంతకు మించిన ఆత్మీయ అనుబంధమని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నిరూపించారు. పార్టీ పటిష్టత కోసం కృషి చేస్తూ, తన వెన్నంటి నడిచిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు యడవల్లి రామిరెడ్డి అకాల మరణం ఆయన్ని తీవ్రంగా కలచివేసింది. శనివారం పాలేరులో జరిగిన రామిరెడ్డి అంత్యక్రియల్లో మంత్రి పాల్గొన్న తీరు అక్కడున్న వేలాది మంది కళ్లను చెమర్చింది.

**అధికార హోదా మరచి..**

అంత్య క్రియల సందర్భంగా మంత్రి పొంగులేటి తన ప్రోటోకాల్‌ను పక్కన పెట్టారు. తన ప్రియతమ అనుచరుడికి కడసారి వీడ్కోలు పలుకుతూ మంత్రి స్వయంగా పాడె మోశారు. సాధారణ కార్యకర్తలు, ఇతర నాయకులతో కలిసి శ్మశాన వాటిక వరకు నడిచి తనపై ఉన్న అపారమైన గౌరవాన్ని, అభిమానాన్ని చాటుకున్నారు. ఒక రాష్ట్ర మంత్రి హోదాలో ఉండి కూడా, తన అనుచరుడి కోసం పాడె పట్టి...కన్నీటి వీడ్కోలు పలకడాన్ని చూసి పాలేరు ప్రజలు భావోద్వేగానికి లోనయ్యారు.

**పాలేరు శోకసంద్రం..**

సీనియర్ నాయకుడు రామిరెడ్డి మృతితో పాలేరు గ్రామం మౌన రోదనతో నిండిపోయింది. వేలాదిగా తరలివచ్చిన జనవాహిని మధ్య అంత్యక్రియలు ముగిశాయి. పార్టీ ఒక నిబద్ధత గల సీనియర్ నాయకుడిని కోల్పోయింది. నా రాజకీయ ప్రయాణంలో రామిరెడ్డి పాత్ర మరువలేనిది అని మంత్రి ఆవేదన వ్యక్తం చేస్తూ ఆయన కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

**మాజీ ఎంఎల్ఏC కందాల నివాళి..**

కాంగ్రెస్ నేత రామిరెడ్డి అంత్యక్రియలు సందర్భంగా శనివారం నాడు పాలేరు మాజీ ఎంఎల్ఏ కందాల ఉపేందర్‌రెడ్డి, మృతుడు రామిరెడ్డి భౌతికాయంపై పుష్పగుచ్ఛం ఉంచి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి తన సానుభూతిని తెలిపారు. నివాళులర్పించిన వారిలో సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావుతో పాటు బండి రమేష్ పాల్గొనగా న్యూడెమొక్రసీ పార్టీ పాలేరు డివిజన్ కార్యదర్శి బజ్జూరి వెంకట్రాంరెడ్డి పలు పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా పనిచేయండి

**-సిపిఐ నేతలను కలిసిన గాదెపాడు సర్పంచ్**

ప్రజాపక్షం/ఖమ్మం : నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా పనిచేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ కోరారు. శనివారం కామేపల్లి మండలం గాదెపాడు సర్పంచ్ భూక్యా రంజిత్, వార్డు సభ్యులు సిపిఐ కార్యాలయంలో సిపిఐ నేతలను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ సర్పంచ్‌ను, వార్డు సభ్యలను అభినందించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ ప్రజల ఆశలకు అనుగుణంగా పనిచేయాలని, సంక్షేమ పథకాలు పేదల దరిచేరేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ముక్కంటి విజయ, బానోత్ వీరమ్మ, నానబాల శ్రీను, నానబాల మల్లయ్య, అస్లాం, ఎస్‌కె జైన్, వెంకటరెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రావి శివరామకృష్ణ, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి నానబాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గిరిప్రసాద్ భవన్ పునర్ నిర్మాణ పనులను పరిశీలించిన కూనంనేని

ప్రజాపక్షం/ఖమ్మం : సిపిఐ శత వసంత సంబురాలు ఖమ్మంలో జరగనున్న నేపథ్యంలో ఖమ్మం జిల్లా కార్యాలయం గిరిప్రసాద్ భవన్‌లో చేపట్టిన పునర్ నిర్మాణ పనులను సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు పరిశీలించారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులకు నిర్మాణ పనులకు సంబంధించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు, తాటి వెంకటేశ్వరరావు, మేకల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# సామగ్రి విక్రయానికి వేలం పాట

ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ : తీర్థాలలోని సంగమేశ్వరుని దేవస్థానంయందు కొబ్బరికాయలు, పూజా సామాగ్రి, కొబ్బరిచిప్పలు, లడ్డు, పులిహార ప్రసాదం అమ్ముకొనుటకు బహిరంగ వేలం పాటు నిర్వహించనున్నట్లు కార్యానిర్వాహణాధికారి శేషయ్య శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 27న జరగనున్న పాటలో పాల్గొనాలనుకునేవారు రూ.5వేలు డిపాజిట్ చెల్లించాలని, కోరారు.

# అబ్బురపరిచిన సైన్స్ నమూనాలు

**-స్మార్ట్‌కిడ్జ్‌లో ఇన్‌స్పైర్ 2025**

ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : ఖమ్మం నగరంలోని స్మార్ట్‌కిడ్జ్ పాఠశాలలో నిర్వహించిన ఇన్‌స్పైర్ 2025 కార్యక్రమంలో సైన్స్ నమూనాలు అబ్బురపరిచాయి. శనివారం పాఠశాలలో ఏర్పాటు చేసిన ఇన్‌స్పైర్ 2025 కార్యక్రమాన్ని జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు తుమ్మల యుగంధర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో సైంటిస్టులుగా ఎదిగి సమాజానికి సేవలు అందించాలన్నారు. సైన్స్ ఎగ్జిబిషన్‌లో చిన్నారులు పాల్గొనడం అభినందనీయమన్నారు. అన్ని రంగాలలో శిక్షణనిస్తున్న పాఠశాల యజమాన్యాన్ని అభినందించారు. కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ తమ పాఠశాలలో గత 13 సంవత్సరాలుగా సైన్స్ ఫెయిర్ నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. ఈ సైన్స్‌ఫెయిర్‌లో 200లకు పైగా సైన్స్ నమూనాలు ప్రదర్శించారు. భౌతికశాస్త్రం, జీవశాస్త్రం, ఆరోగ్యం, రవాణా మార్గాలు, అంతరిక్షం, సూర్య కుటుంబం, ప్రజల జీవన విధానం, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, సోలార్




ఎనర్జీ, గ్లోబల్ వార్మింగ్, నదులు, అడవుల ప్రస్థానం తదితర నమూనాలను విద్యార్థులు రూపొందించి ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మోతారపు శ్రావణి సుధాకర్, పైడిపల్లి సత్యనారాయణ, డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# 22న వరదలు, ప్రమాదాలపై మాక్‌డ్రిల్

ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : జాతీయ విపత్తుల నిర్వహణ అథారిటీ జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం డిసెంబర్ 22న ఖమ్మం జిల్లాలో వరదలు, పరిశ్రమల ప్రమాదాల సమయంలో చేపట్టాల్సిన కార్యచరణపై మాక్‌డ్రిల్ నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం జిల్లాలోని రెండు ప్రదేశాలలో మాక్‌డ్రిల్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఖమ్మం అర్బన్ మండలం బొక్కలగడ్డ ప్రాంత ప్రజలను ఖమ్మం నయాబజార్‌లోని జెడ్పిహెచ్ఎస్‌లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు తరలించడం, ఖమ్మం జనరల్ ఆసుపత్రిలో గ్రౌండ్ ఫ్లోర్ రోగులను టాప్ ఫ్లోర్‌కు తరలించడం వంటి మాక్‌డ్రిల్ చేపట్టామని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం రెవెన్యూ డివిజన్ అధికారి మాక్‌డ్రిల్ పర్యవేక్షణ చేస్తారని తెలిపారు. ఆపద మిత్ర వాలంటీర్లు, ఎన్‌సిసి కేడెట్లు పాల్గొంటారన్నారు.

# యాప్ ద్వారా యూరియా కొనుగోళ్లు సులభతరం

**-అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి**




ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : యాప్ ద్వారా యూరియా కొనుగోలు విక్రయం సులభతరం అవుతుందని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి తెలిపారు. కలెక్టరేట్‌లో మొబైల్ ఫెర్టిలైజర్ యాప్ పై రైతులకు, ఎరువుల డీలర్లకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూరియా లభ్యతపై రైతులకు ఎటువంటి అనుమానాలు అపోహలు అవసరం లేదని ప్రతి రైతుకు అవసరమైన మేర యూరియా అందుబాటులో ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీపై అందిస్తున్న యూరియా రైతులకు పారదర్శకంగా చేరాలని భావించిన ప్రభుత్వం యూరియా బుకింగ్‌యాప్‌ను ప్రవేశ పెట్టిందన్నారు. యూరియా బుకింగ్ యాప్ నందు రైతులు పట్టాదారు పాసుపుస్తకంతో లింక్ చేసిన ఫోన్ నెంబర్‌తో లాగిన్ కావాలన్నారు. ఫోన్ నెంబర్ లాగిన్ కానీ పక్షంలో ఏఈవోలను సంప్రదించాలన్నారు. బుక్ చేసిన తర్వాత బస్తాల వివరాలు, ఓటిపి తెలిపి షాపుల నుంచి యూరియా సరఫరా చేస్తారని తెలిపారు. ఈ యాప్ వల్ల రైతులకు సమయం వృధా కాదని, లైన్‌లో నిలబడాల్సిన అవసరం ఉండదన్నారు. ధాన్యం కొనుగోళ్లలో ఎటువంటి అవకతవకలకు పాల్పడిన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖాధికారి పుల్లయ్య, ఉద్యానవన అధికారి ఎంవి మధుసూదన్, డిసివో గంగాధర్, డీలర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సై రామారావును కలిసిన సిరిపురం సర్పంచ్ శ్రీనివాసరావు




ప్రజాపక్షం/వైరా: వైరా మండలం సిరిపురం కెజి నూతన సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాసరావు శనివారం వైరా ఎస్సై పుప్పాల రామారావును మర్యాదపూర్వకంగా కలిసి శాలువ ఆకప్పి సన్మానించారు. ఈ సందర్భంగా నూతన సర్పంచ్‌కు పలువురు పోలీస్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

# డబుల్ బెడ్‌రూం ఇండ్లను త్వరితగతిన పూర్తి చేయాలి



-అసంపూర్తిగా ఉన్న ఇండ్ల నిర్మాణాన్ని పరిశీలించిన మంత్రి తుమ్మల



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** నిర్మాణం పూర్తి కాకుండా అసంపూర్తిగా ఉన్న డబుల్‌బెడ్‌రూం ఇండ్లను త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. శనివారం ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 16వ డివిజన్‌లో నిర్మాణం పూర్తి కాకుండా అసంపూర్తిగా ఉన్న డబుల్‌బెడ్‌రూం ఇండ్లను కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పరిశీలించారు. అక్కడి పరిస్థితులను, నిర్మాణ పనుల పురోగతిని, ఎదురవుతున్న సాంకేతిక, పరిపాలన సమస్యలను సంబంధిత అధికారుల నుండి మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ డబుల్‌బెడ్‌రూం ఇండ్లను పేద ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాల్లో భాగమన్నారు. పనులు ఆలస్యం కావడం వల్ల లబ్దిదారులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. ఇటువంటి పరిస్థితులు పునరావృతం కాకుండా వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. అసంపూర్తిగా ఉన్న డబుల్‌బెడ్‌రూం ఇండ్లను సమగ్రంగా పరిశీలించాలని కలెక్టర్, కార్పొరేషన్ కమిషనర్‌కు సూచించారు. నిర్మాణ పనుల్లో ఉన్న లోపాలు, నిధుల సమస్య, కాంట్రాక్టర్ తదితర అంశాలకు సంబంధించి సమగ్ర నివేదిక సిద్ధం చేసి హౌజింగ్ శాఖ మేనేజింగ్ డైరెక్టర్‌తో చర్చించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైన చోట అదనపు నిధులు, సాంకేతిక సహాయం లేదా పరిపాలన అనుమతులు అవసరమైతే వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించాలని మంత్రి సూచించారు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని ప్రభుత్వానికి చెడ్డ పేరు రాకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రానున్నది బిఆర్‌ఎస్ ప్రభుత్వమే : సండ్ర





**ప్రజాపక్షం/పెనుబల్లిః** గ్రామాల్లో ప్రజల మన్ననలను పొందాలంటే ప్రజలు మెచ్చే విధంగా పనిచేయాలని కష్టపడి పనిచేసే నాయకులకు విజయం ఎల్లప్పుడూ ఉంటుందని దీనికి ప్రత్యక్షత నిదర్శనం పంచాయతీ ఎన్నికలేనని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలోని విఎం బంజర సప్తపది ఫంక్షన్ హాల్‌లో ఇటీవల గెలిచిన టిఆర్ఎస్ పార్టీ పంచాయతీ సర్పంచ్ వార్డు సభ్యుల సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గెలుపొందారని, మరో 10 చోట్ల స్వల్ప తేడాతో ఓటింగ్ అయ్యారని అన్నారు. ప్రజలతో ఉండి ప్రజల అవసరాలు తీర్చే ప్రతి ఒక్కరు విజయం సాధిస్తారని రానున్న రెండు సంవత్సరాల్లో వచ్చే ప్రభుత్వం బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వమే అని అన్నారు. గ్రామాల్లో జరిగే ఎన్నికలకు కూడా అధికార పార్టీ నాయకులు ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని దీనివలన బిఆర్ పార్టీకి లాభం తప్ప నష్టం కాదని వచ్చే ఎన్నికల్లో ప్రజల బుద్ధి చెబుతారని అన్నారు. ఈ సందర్భంగా ఓటమి పాలైన గెలిచిన అభ్యర్థులను పేరుపేరునా పిలిచి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కనగాల వెంకటరావు, మాజీ జడ్పిటిసి చెక్కిలాల మోహన్‌రావు, మాజీ ఎంపీపీ లక్కినేని అలేఖ్య, ఏఎంసీ మాజీ చైర్మన్ చెక్కిలాల లక్ష్మ ణరావు, బిఆర్ఎస్ నాయకులు లక్కినేని వినీల్ బాబు, కోటగిరి సుధాకర్ బాబు, మందడపు అశోక్ కుమార్, కొప్పుల గోవిందరావు, గువ్వల వెంకటరెడ్డి, భూక్య రాజబాబు, వేముల సురేష్ బాబుచ శీను, పసుమర్తి వెంకటేశ్వరరావు, చింతనిప్పు సత్యం, కొత్త గుండ్ల అప్పారావు, కాక సీతారాములు, నీలాద్రి బాబు తదితరులు పాల్గొన్నారు.

# టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర విద్యా సదస్సును జయప్రదం చేయండి




**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** ఈ నెల 28, 29తేదీల్లో జనగాం పట్టణంలో నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర విద్యాసదస్సు, రాష్ట్ర కమిటీ విస్తృత సమావేశాలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి అనుమోలు కోటేశ్వరరావు, మండల అధ్యక్షులు కంచర్ల శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు నీలం సైదారావు పిలుపునిచ్చారు. శనివారం ఎర్రుపాలెంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం మండల అధ్యక్షులు కంచర్ల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అనుమోలు కోటేశ్వరరావు మాట్లాడుతూ జనగాంలో జరిగే ఈ రాష్ట్ర స్థాయి విద్యా సదస్సులో ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ, ఉపాధ్యాయులు, ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం, పిఆర్‌సి, డిఎలు వెంటనే అమలు చేయాలని తదితర కీలకమైన తీర్మానాలు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ధనసరి అనసూయసీతక్క, కొండా సురేఖ, విద్యా సెక్రటరీ నికోలస్, మాజీ ఎమ్మెల్సీ నాగేశ్వరరావు, నర్సిరెడ్డి తదితరులు పాల్గొనున్నట్లు తెలిపారు. ఈ రాష్ట్ర స్థాయి సమావేశాలను విజయవంతం చేయడానికి రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం జివి నాగరాజు, మండల నాయకులు ఆర్.భరత్‌కుమార్, నాగరాజు, రవికుమార్, నందిని, నాగమణి, సుబ్బరామరాజు, రామకృష్ణ, మురళీ, స్రవంతి పాల్గొన్నారు.

# సేవా సమితి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం



**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** మండల పరిధిలోని జమలాపురం గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర అన్నదాన సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం ఆలయానికి వచ్చిన భక్తులకు విజయవాడ పట్టణానికి చెందిన శ్రీ వెంకటేశ్వర అన్నదాన సేవా సమితి ఉపాధ్యక్షురరాలు గిరిజాలక్ష్మి, శ్రీనివాస్ దంపతుల కుమారుడు సాయి సుమంత్ వితరణతో ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తుల వితరణతో ప్రతిరోజూ ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సేవా సమితి కార్యదర్శి లక్కిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. దాతలు ముందుకు వచ్చి సహకరిస్తే ప్రతిరోజూ వారి పేరు మీద భక్తులకు అన్నదానం చేస్తామని సేవా సమితి సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థల దాత కొడాలి విజయలక్ష్మీ దేవి, అధ్యక్షులు బొబ్బా కృష్ణప్రసాద్, ఉపాధ్యక్షలు యిమ్మిడి ఈశ్వర్‌చంద్ర, విద్యాసాగర్, సహాయ కార్యదర్శి చింతా కిషోర్, కోశాధికారి వీరమాచినేని వెంకటకృష్ణ, కాకుమాను లీలాకృష్ణ, శ్రీ వెంకటేశ్వర సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

# ముక్కోటి ఉత్సవాలకు మంత్రి తుమ్మలకు ఆహ్వానం



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ముక్కోటి ఏకాదశి ఉత్సవాలకు హాజరు కావాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం కార్యనిర్వహక అధికారి దామోదర్ ఆహ్వాన పత్రికను అందజేశారు. శనివారం వీడియోస్ కాలనీలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావును ఈవో దామోదర్ మర్యాద పూర్వకంగా కలిసి ముక్కోటి ఏకాదశి ఉత్సవాలకు హాజరు కావాలని కోరుతూ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముక్కోటి ఏకాదశి వంటి మహోత్తర ఆధ్యాత్మిక పర్వదినాలు ప్రజల్లో భక్తి, శ్రద్ధ, ఐక్యతను పెంపొందిస్తాయన్నారు. శ్రీ సీతారామ చంద్రస్వామి వారి ఆలయంలో నిర్వహించే ముక్కోటి ఉత్సవాలు సాంప్రదాయబద్ధంగా, శాస్రోక్తంగా భక్తుల మనోభావాలను గౌరవిస్తూ ఘనంగా నిర్వహించాలని దేవస్థాన అధికారులకు సూచించారు. ఉత్సవాల సమయంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా తగు ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌కు ఆన్‌లైన్‌లో దరఖాస్తు సమర్పించాలి


**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఎంపిక చేయబడిన విదేశీ యూనివర్సిటీలలో అడ్మిషన్ పొంది ఉన్న మైనార్టీ విద్యార్థులు (ముస్లిం, క్రిస్టియన్, సిక్కులు, జైనులు, పార్సిలు) సిఎం ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పథకం కొరకు ఆన్‌లైన్ చేసిన దరఖాస్తులను 2026 జనవరి 31లోగా సమర్పించాలని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి మహమద్ ముజాహిద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని మైనార్టీ విద్యార్థులకు ముఖ్యమంత్రి ఓవర్సీస్ పథకం క్రింద స్కాలర్‌షిప్ ఆర్థిక సహాయం కోసం విదేశాలలో పోస్టు గ్రాడ్యుయేట్ చేయుటకు ఇంజనీరింగ్ డిగ్రీలో 60 శాతం, డాక్టరేట్ చేయుటకు పిజిలో 60 శాతం మార్కులు వచ్చి ఉండాలన్నారు. 2025 జులై ఒకటి నుంచి 2025 డిసెంబర్ 31 వరకు అమెరికా, కెనడ, బ్రిటన్, ఆస్ట్రేలియా, ఫ్రాన్స్, జర్మనీ, జపాన్, సింగపూర్, న్యూజిలాండ్, సౌత్ కోరియా లోని విశ్వ విద్యాలయాల్లో అడ్మిషన్ తీసుకున్న విద్యార్థులు ఆర్థిక సాయం కోరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తుదారుల కుటుంబ సంవత్సర ఆదాయం రూ. 5లక్షల లోపు ఉండాలన్నారు. www.telanganaepass.cgg.gov.in లో దరఖాస్తు చేసుకుని ఆన్‌లైన్‌లో సమర్పించిన దరఖాస్తు ను 2026 జనవరి 31 లోపు సంబంధిత ధృవీకరణ పత్రాలు జత చేసి కలెక్టరేట్‌లోని మైనార్టీ సంక్షేమ శాఖాధికారి కార్యాలయంలో సమర్పించాలన్నారు.

# తల్లాడ సర్పంచ్ చిన్నబ్బాయికి సన్మానం



**ప్రజాపక్షం/ తల్లాడ :** తల్లాడ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా గెలిచిన పెరిక నాగేశ్వరరావు(చిన్నబ్బాయి) తల్లాడ శివాలయం బజార్ ఎస్సీకాలనీ కుల సంఘం, మాజీ వార్డు మెంబర్ తెల్లూరి రఘు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెల్లూరి రఘు కిన్నెర, వెంకయ్య, గార్లపాటి నాగేశ్వరరావు, మరంపూడి తిరపయ్య, తడికమళ్ల ఆనంద్‌రావు, కిషోర్ సుందరయ్య, తిరుమలయ్య, పుల్లారావు, కొంగల రామకృష్ణ, వినోద్, ఇస్రయిల్, మహంకాళి చంటి పేందర్, నరేష్, మధు, వెంకటకృష్ణ, మైసరావు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన అనిల్



**ప్రజాపక్షం/ తల్లాడ :** ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులు యడవల్లి వెంకటస్వామిని హైద్రాబాద్‌లోని వారి నివాసంలో ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అడపా అనీల్‌చౌదరి శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా కాలేజ్ అండ్ స్కూల్ ఫీజు రియంబర్స్‌మెంట్ సమస్యల పరిష్కారం , ఇటీవల జరిగి సర్పంచ్ ఎన్నికల ఫలితాలపై సమీక్ష అలాగే త్వరలో జరుగనున్న జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి తీసుకోవాల్సిన వ్యూహాలు ప్రణాళికలపై సుదీర్ఘంగా చర్చించారు. ఫీజు రియంబర్స్‌మెంట్ విషయంలో విద్యార్థులు తల్లిదండ్రులు ఎదుర్కొంట్ను ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరిగతిన పరిష్కరించాల్సిన అవసరం ఉందని అనీల్ చౌదరి వివరించారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసి స్థానిక ఎన్నికల్లో ఘన విజయం సాధించేలా యువత కార్యకర్తలు సమిష్టిగా పనిచేయాలని నిర్ణయించారు. రాబోయే జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి గ్రామంలో బూత్ స్థాయి నుంచి బలమైన కార్యచరణ చేపట్టాలని ఈసమావేశంలో స్పష్టమైన దిశానిర్ధేశం జరిగింది. ఈ కార్యక్రమంలో యవజన కాంగ్రెస్ నాయకులు వరికోల్లి వంశీ తదితరులు పాల్గొన్నారు.

# కుక్కల దాడిలో గొర్రెలు మృతి



**ప్రజాపక్షం/కల్లూరుః** చంద్రు పట్ల గ్రామానికి చెందిన జోగిని బోయిన కృష్ణయ్య అనే గొర్రెల కాపరి కి చెందిన వీధి కుక్కల దాడిలో 11 గొర్రెలు మృతి చెందగా 9 గొర్రెలు గాయాల పాలైనట్లు యజమాని కృష్ణయ్య తో పాటు పశువైద్యాధికారి మమత లు తెలిపారు. ఈ విషయమై వైద్య అధికారిని వివరణ కోరగా కుక్కల దాడిలో మరణం అనంతరం పోస్టుమార్టం చేశామని, గాయాలు పాలైన వాటిని వైద్యం అందించామని తెలిపారు. గొర్రెల కాపరి యజమానికి 1.20 లక్షలు ఆస్తి నష్టం జరిగినట్లు తెలిపారు. బాధితులు లబోదిపోమంటూ దుఃఖిస్తున్నారు. గ్రామస్తులు కుటుంబాన్ని పరామర్శిస్తున్నారు.

## యడవల్లికి పోతినేని నివాళి



ప్రజాపక్షం/కూసుమంచి: సిపిఎం మాజీ మండల కార్యదర్శి, ఎస్ఎఫ్ఐ పాలేరు డివిజన్ మాజీ నాయకులు యడవల్లి రాంరెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. శనివారం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు మండలంలోని పాలేరు గ్రామంలో మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈకార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు, పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్, మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై విక్రమ్, మండల కమిటీ సభ్యులు యడవల్లి రమణారెడ్డి, శీలం గురుమూర్తి, బిక్కసాని గంగాధర్, నెల్లూరి వెంగళరావు, గోపి వెంకన్న, పందిరి వీరారెడ్డి, గన్యనాయక్, వెంకటయ్య, ఉపేందర్, చిట్టూరి వెంకన్న, వివిధ గ్రామాలకు చెందిన సిపిఎం నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

## తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో టాలెంట్ టెస్ట్



ప్రజాపక్షం/జూలూరుపాడు: తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో మండల స్థాయి టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మి నర్సయ్య హాజరై ప్రశ్నాపత్రం ఆవిష్కరించి, ప్రసంగిస్తూ విద్యార్థులు మండల స్థాయిలోనూ అదే విధంగా జిల్లా స్థాయిలోనూ మరియు రాష్ట్ర స్థాయిలోనూ ఉత్తమ ప్రతిభ కనబరిచి మీ పాఠశాలలకు తద్వారా మండలానికి మంచి పేరు తీసుకురావాలని అభిలాషించారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు టిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతపల్లి ప్రభాకర్ రావు, గణిత ఫోరం మండల అధ్యక్షులు విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, గణిత ఉపాధ్యాయులు రామిశెట్టి శ్రీనివాసరావు, పురుషోత్తం, మంగీలాల్, కేజీబీవీ ఉపాధ్యాయినీలు పాల్గొన్నారు. మండల స్థాయి ప్రతిభాపరీక్షలో పాపకొల్లు విద్యార్థిని పూజిత ఆంగ్ల మాధ్యమం నందు ప్రథమ స్థానం సాధించారు అదేవిధంగా తెలుగు మాధ్యమం నందు జూలూరుపాడు ఉన్నత పాఠశాలకు చెందిన ఎం బన్నీ ప్రథమ స్థానం సాధించారు.

## విద్యార్థులకు విద్యుత్ వినియోగం పొదుపు, ప్రమాదాలపై అవగాహన



ప్రజాపక్షం/కల్లూరు: కల్లూరు లోని ప్రైవేట్ పాఠశాలలో విద్యార్థులకు విద్యుత్ వినియోగం పొదుపు ,ప్రమాదాలు, తదితర అంశాలపై అవగాహన కార్యక్రమం విద్యుత్ శాఖ అధికారి కె మహేంద్ర బాబు శనివారం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ ప్రమాదాల కు గృహాలలోను పరిసర ప్రాంతాలలోనూ ఆటలలో నిమిత్తమై సమయంలో విద్యుత్ ప్రమాదాలు సంభవించే అవకాశం ఎక్కువగా ఉంటుందని ముఖ్యంగా స్తంభాలు నియంత్రికలు మీటర్ బోర్డులు ఉప కేంద్రాలు పరిధిలో ఆడటం అత్యంత ప్రమాదకరమని అవగాహన కల్పించడం జరిగింది. పిల్లల భద్రత మనందరి బాధ్యత తల్లిదండ్రులు ఉపాధ్యాయులు కలిసి పిల్లలకు విద్యుత్ భద్రతపై అవగాహన కల్పించాలని తల్లిదండ్రులను కోరారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబ్బాస్ ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మూగజీవికి ప్రాణం పోసిన పశువైద్యులు



ప్రజాపక్షం/సత్తుపల్లి: మండల పరిధిలోని కిష్టాపురం గ్రామంలో నాయుడు నాగబాబు రైతుకు చెందిన గేదె తొలిచూలు కాన్పులో దూడకు జన్మనిచ్చింది. కాని గేదె బలహీనంగా ఉండడం, తొలిచూలు కాన్పు కావడంతో మెయ్య (అంతరంగ మర్మాంగం) బయటికి వచ్చి, గేదె ప్రాణాపాయ స్థితికి చేరటంతో గమనించిన రైతు సత్తుపల్లి పశు సంచార వాహనానికి (1962) సమాచారం అందించారు. సమాచారం అందుకున్న సత్తుపల్లి పశు సంచార వాహన సిబ్బంది పారావిట్ మల్లెల. జగదీష్, సహాయకుడు( అటెండర్)షేక్ సుభాని, (కె పైలెట్) రాజులపాటి రాధాకృష్ణలు హుటా, హుటిన సంఘటన స్థలానికి చేరుకుని, గేదెను పరిశీలించి, గేదెకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఆధునిక వైద్యం అందించి బయటికి వచ్చిన మేయను యధా స్థానంలో ఉంచి వైద్యం అందించారు. సకాలంలో స్పందించిన సత్తుపల్లి పశు సంచార వాహన (1962) సిబ్బందిని ఖమ్మం జిల్లా పశుసంచార వాహన సర్వీస్ మేనేజర్ అవులూరి దుర్గాప్రసాద్, మూడు జిల్లాల ప్రోగ్రాం మేనేజర్ షేక్ నజీరుద్దీన్, కిష్టాపురం గ్రామస్తులు అభినందించారు.

# ప్రథమ మహిళా ఏలుకో..!

**-పాలనపై పట్టు సాధించండి**
**-పల్లెపై వేయాలి చెరగని ముద్ర**

ప్రజాపక్షం/చింతకాని : పల్లె పోరు ముగిసింది.. జిల్లా వ్యాప్తంగా మహిళా సర్పంచులు సింహభాగం ఎన్నికయ్యారు. చాలా మంది రాజకీయాల్లో తొలిసారిగా అడుగుపెట్టిన వారే ఇందులో రాణించాలంటే నేర్పు, ఓర్పు ఉండాలి. ఇంటిని చక్కదిద్దినట్లే ..పల్లెను ప్రగతి పథంలో నడిపించండి.ఎన్నికల్లో ఎలాగైతే గెలుపొందారో.. అదే స్ఫూర్తితో పాలనలో విజయం సాధించండి. పల్లెలపై ప్రథమ మహిళలు చెరగని ముద్ర వేయాలి

### విధులపై అవగాహన అవసరం

పాలనలో స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకోవాలి. కుటుంబ సభ్యుల జోక్యం లేకుండా భాధ్యతలు నిర్వర్తించాలి. విధులు, విధానలపై అవగాహన పెంచుకోవాలి. అధికారుల సలహాలు తీసుకొంటూ పాలనపై పట్టు పెంచుకోవాలి. నూతన పంచాయతీరాజ్ చట్టం గురించి తెలుసుకుంటే మంచిది. గ్రామస్థులు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకుని పరిష్కరించాలి.

### సమావేశాలు నిర్వహించాలి

ప్రతినెల పాలకవర్గ సమావేశాలు మీరే స్వతంత్రంగా నిర్వహించాలి. గ్రామభివృద్ధిపై పంచాయతీ కార్యదర్శితో మీరే స్వయంగా చర్చించాలి. సమస్యలు తెలుసుకుని పరిష్కారాన్ని కనుగొనే అవకాశం ఉంటుంది. ప్రతి మూడు నెలలకోసారి నిర్వహించే మండల పరిషత్తు సమావేశాలకు హాజరు కావాలి. భర్త, బంధువులను పంపించొద్దు. జిల్లా స్థాయి సమావేశాలకు వెళ్లి ప్రభుత్వ విధానాలను అర్థం చేసుకోగలరు.

### భయం వద్దు

అధికారులు, ఉన్నతాఇకారులంటే భయపడొద్దు. ధైర్యంగా మాట్లాడండి. తెలియని విషయాలు తెలుసుకొండి. గ్రామంలో చేయాల్సిన పనుల గురించి వివరించండి. రోడ్డు వేయాలన్న.. చెత్తకుండీ, వీధి దీపాన్ని ఏర్పాటు చేయాలన్నా .. తాగునీటి పైపులైన్లు వేయాలన్నా .. ప్రతిసారి మీరే స్వయంగా చేయించండి.

### పారదర్శకంగా నిర్ణయాలు

తొలిసారిగా సర్పంచి అయ్యానని, మహిళనని, తెలియదని భయపడి నిర్ణయాలు తీసుకోవడంతో వెనుకంజ వేయొద్దు. ధైర్యంగా నిర్ణయాలు తీసుకోండి.అవసరమైతే సలహాలు, సూచనలు తీసుకోవాలి. పన్నుల వసూలు, వేతనాల చెల్లింపులు, ఖర్చుల వివరాలు, రికార్డుల నిర్వహణ, బ్యాంకు లావాదేవీలను సొంతంగా నిర్వహించుకోవాలి. ఒక్కసారి తప్పు అయినా మళ్లీ తెలుసుకొని సక్రమంగా చేయగలరు. బంధువుల నుంచి అభ్యంతరాలు వచ్చినా ధైర్యంగా పారదర్శకంగా నిర్ణయాలు తీసుకోండి. భర్తకు అనుభవం ఉంటే సలహాలు తీసుకొని గ్రామాభివృద్ధే ధ్యేయంగా పనిచేయండి.

### మౌలిక వసతులు కల్పిస్తా : ఏపూరి పద్మ( నాగిలిగొండ సర్పంచి)



గ్రామాభివృద్ధిపై అవగాహన ఉంది. స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకుంటా. కుటుంబ సభ్యుల జోక్యం ఉండదు. గ్రామభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తాను. గ్రామస్థులతో చర్చించి మౌలిక వసతులు కల్పిస్తా

### ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా-తాళ్ళూరి స్వప్న(జగన్నాథపురం సర్పంచి)



జగన్నాధపురం ను ఆదర్శ గ్రామంగా నిలపడమే లక్ష్యంగా పనిచేస్తాను. సిమెంట్ రోడ్ల, మురుగు కాల్వలు,తాగునీటి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యమిస్తా. పంచాయతీ నిధులు పారదర్శకంగా ఖర్చు చేస్తా. ఉప సర్పంచి, వార్డు సభ్యుల సహకారంతో గ్రామాభివృద్ధికి ప్రణాళికతో ముందుకు సాగుతా

# నమ్మితే గెలిపిస్తాడు అంతే..!

**మొండితనం కాదు.. అది మధు బాబు ధైర్యం.. ఆ ధైర్యమే ఆయనకు మణిహారం**





ప్రజాపక్షం/సత్తుపల్లి: నమ్మిన వారికోసం ఎంతకైనా తెగించేవారుంటారు. అలా నమ్మిన వారి కోసం ప్రాణమిచ్చే నాయకుడిగా ప్రజల జేజేలు అందుకుంటున్నాడు దాసరి మధుమోహన్ రెడ్డి. అధికార, ప్రతిపక్ష నాయకులు ఎంత చెప్పినా వినకుండా తనని నమ్మిన కుటుంబం వైపు నిలబడి, రాజకీయ రంగంలో కలబడి, ప్రజల మనస్సు గెలుచుకుని గంగారం సర్పంచిగా కాకర్ల రేవతిని గెలిపించాడు. ప్రత్యర్థుల ఒత్తిడికి జడవకుండా ,కష్టాల్లో ఉన్నవారికి “నేనున్నాను” అని భరోసా ఇచ్చే మనస్తత్వం కల మధుబాబు గ్రామాభివృద్ధే లక్ష్యంగా అడుగులు వేసి, గ్రామం కోసం కోట్లాది రూపాయల స్వంత నిధులు అందించి, అందిస్తూ ప్రజలకు చేరువైనాడు. ఇవన్నీ ఆయనను ప్రజల నాయకుడిగా నిలిపాయి. పైసా, పైసా కూడబెట్టి గ్రామ అభివృద్ధికి అంకితం కావడం, అందరిలో ఒకడిగా మెలుగుతూ,ప్రతి కుటుంబానికి పెద్దలాగా నిలవడం అదే మధు బాబు ప్రత్యేకత. గంగారంలో దాసరి మధు మోహన్ రెడ్డి విజయంఅకస్మాత్తు కాదు వెనుక ఉన్నది నిరంతర కృషి, నిబద్ధత, త్యాగం.సర్పంచిగా కాకర్ల రేవతి గెలుపులోమధుమోహన్ రెడ్డి చేసిన శ్రమ, చూపిన మార్గనిర్దేశంనేటి నాయకులకు ఒక ఆదర్శ పాఠం. గ్రామాభివృద్ధికి ఆయన ఓ బ్రాండ్ అంబాసిడర్ప్రజల నమ్మకానికి నిలువెత్తు ప్రతిరూపం దాసరి మదుమోహన్ రెడ్డి. జయహో మదుబాబు అంటుంది గంగారం ప్రజానీకం.

## వుండ్రు శ్యామ్‌బాబు, వరలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు

**-పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ డాక్టర్ కాపా మురళీకృష్ణ**







ప్రజాపక్షం/వైరా: వైరాలో లయన్స్‌క్లబ్, గ్రేట్ విజన్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం లయన్స్ కంటి హాస్పిటల్ నందు వుండ్రు శ్యామ్‌బాబు, వరలక్ష్మి దంపతులు సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణగౌడ్, ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ విచ్చేసి వారు మాట్లాడుతూ యేసుక్రీస్తు జననం ఈ విశ్వానికి శాంతి మార్గమని, శత్రువుని సైతం ప్రేమించమని చెప్పిన యేసు బోధనలు సైతం ప్రేమించమని చెప్పిన యేసు బోధనలు ప్రతిఒక్కరూ ఆచరించారని, కులమతాలకు అతీతంగా అందరూ జరుపుకునే పండుగ క్రిస్మస్ అని, యేసుక్రీస్తు జన్మదినం సందర్భంగా చేసుకున్న ఈ పండుగ ప్రేమ, శాంతి, సోదరభావం పెంపొందేలా జరుపుకోవాలని అన్నారు. ప్రపంచలోని క్రైస్తవులందరూ క్రిస్మస్ కోసం ఎదురుచూస్తున్న రోజులివి కాంతిని ఆరాధించడమే క్రిస్మస్ బైబిల్ ప్రకారం విశ్వంలో మొదటి జన్మించింది కాంతి ఆ కాంతాని నేనే అని క్రీస్తు ప్రకటించాడని వారు తెలిపారు. మనిషిని మనిషి ప్రేమించాలి, కరుణతో ప్రవర్తించాలని త్యాగబుద్ధితో నడవాలని మానవతతో మెలగాలని ఆయన ప్రబోధించాడని తెలిపారు. మానవులకు ఏది చేయాలని బోధించాడు, దానిని ఆచరించాడని చివరికి సాధారణంగానే మరణించాడని వారు తెలిపారు. ఈ సందర్భంగా వుండ్రు శ్యామ్‌బాబు, వరలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో 150 మంది పేద వృద్ధులకు, వితంతువులకు దుప్పట్లను పంపిణీ చేశారు. నిరుపేద మహిళకు కుట్టుమిషన్ అందించారు. తొలుత ఫాస్టర్ రెంవరెండ్ వివిఎన్.లాజరస్ యపప్రాస్ పాస్టరేట్ చైర్మన్ సిఎస్ఐ సెయింట్ జాన్స్ చర్చి నిర్వాహకులు బోధన చేసి కేక్ కట్ చేసి అందరికి ముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్‌రావు, వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఏదునూతల బుచ్చిరామారావు, గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు జాల పుల్లారావు, క్లబ్‌ల సెక్రటరీలు, కోశాధికారులు చెరుకూరి శ్రీనివాసరావు, గంగవరపు కిషన్, ఉయ్యూరి రామకృష్ణ, గద్దెల నీరజ, మున్సిపాల్ మాజీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు, ఐదో వార్డు మాజీ కౌన్సిలర్ మాదినేని సునీత, జాల మహాలక్ష్మి, మరికంటి రాంగోపాల్, జిల్లా కమిటీ సభ్యులు తోటకూర శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వీరంశెట్టి సీతారాములు, రంగా జనార్ధన్‌రావు, గుమ్మా రోశయ్య పాల్గొన్నారు.

# పంచాయతీల స్ఫూర్తితో మున్సిపాలిటీలో విజయ ఢంకా మోగిద్దాం

**=సర్పంచుల అభినందన సభలో సండ్ర సత్తుపల్లి, వేంసూరు మండలాల్లో**
**=నూతనంగా ఎన్నికైన సర్పంచి, ఉపసర్పంచ్, వార్డ్ మెంబర్లకు ఘన సన్మానం**





ప్రజాపక్షం/సత్తుపల్లి: పంచాయతీ ఎన్నికల్లో 85 స్థానాల్లో పోటీ చేసి, 41 స్థానాల్లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు ఘన విజయం సాధించారని, పంచాయతీల స్ఫూర్తితో రానున్న ఎంపీటీసీ, జడ్పిటిసి, మున్సిపాలిటీ ఎన్నికల్లో సైతం టిఆర్ఎస్ అభ్యర్థులు విజయ దంకా మోగించాలని మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నేత సండ్ర వెంకట వీరయ్య నాయకులకు పిలుపునిచ్చారు. శనివారం పట్టణ పరిధిలోని లక్ష్మి ప్రసన్న ఫంక్షన్ హాల్ లో సత్తుపల్లి, వేంసూరు మండలాల్లో టిఆర్ఎస్ మద్దతుతో ఘన విజయం సాధించి, నూతనంగా ఎన్నికైన సర్పంచి, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లకు ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో సండ్ర మాట్లాడుతూ సత్తుపల్లి, వేంసూరు మండలాల్లో దాదాపు 15 పంచాయతీలు స్వల్ప తేడాతో ఓడిపోయామని, ప్రత్యర్థులు అసెంబ్లీ ఎన్నికలను తలపించే విధంగా ప్రవర్తించారని అది వారి దిగజారుడుకు నిదర్శనమన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ, అభివృద్ధి పథకాలు తాము చెప్పిన అభ్యర్థిని గెలిపించకపోతే ప్రజలకు అందవని ఓటర్లను భయభ్రాంతులకు గురిచేశారన్నారు.స్థాయిని మరచి రెచ్చగొట్టే విధానం తో ప్రవర్తించారని గత 15 నెలలో ఇది ఎప్పుడూ లేదన్నారు.పోలీస్ యంత్రాంగాన్ని ఉపయోగించి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని విమర్శించారు.ఎన్ని ఇబ్బందులు పెట్టినా అదరకుండా, బెదరకుండా పోరాటం చేశాం విజయం సాధించిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా దన్యవాదాలు తెలిపారు. నియోజక వర్గం లో మేజర్ గ్రామ పంచాయతీ లలో మనమే గెలిచామని నాయకులి, కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపారు. గెలిచిన రెబల్స్ ను మా వాళ్ళు అంటూ కండువా కప్పారని, గ్రామాల్లో ప్రజలు గమనిస్తూనే ఉన్నారన్నారు. ప్రజాపాలన అంటే ఇదేనా అని ప్రశ్నించారు. గెలుపొందిన సర్పంచి లు అందరూ ప్రజలకు సేవకులు గా ఉండాలని, ప్రజలకు మంచి చేయాలన్నారు. టిఆర్ఎస్ హాయంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో దేశంలో 20 ఉత్తమ గ్రామ పంచాయతీలు ఎంపికైతే,అందులో 17 మన తెలంగాణ కే వచ్చాయన్నారు.గత రెండేళ్లుగా గ్రామ పంచాయతీ వ్యవస్థ కుప్పకూలి పోయిందని విమర్శించారు. కుంటుపడిన పంచాయతీ వ్యవస్థను మళ్ళీ పైకి తీసుకురాల్సిన బాధ్యత మన అందరి పై ఉందని నూతన సర్పంచిలకి సూచించారు. ఈ సమావేశంలో సర్పంచిలు బొడ్డు రోజాలక్ష్మి శివబాబు, భాను ప్రకాష్, వడ్డంగి రవీంద్ర, సిరికొండ వంశీ, తోటకూర మదు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు ,మాజీ మున్సిపల్ చైర్మన్ కోసంపూడి మహేష్, సీనియర్ నాయకులు దొడ్డ శంకర్ రావు, చాంద్ పాషా, వల్లభనేని పవన్, గాదే సురేష్, తుంబూరు దామోదర్ రెడ్డి, కాల్నేని వెంకటేశ్వరరావు, పెద్దిరెడ్డి పురుషోత్తం, మొరంపూడి ప్రభాకర్, మోరంపూడి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# భార్య గెలుపు కోసం భర్త పోరాటం

**-అలుపెరగని యోధుడు నరుకుళ్ళ అప్పారావు**
**-సర్పంచిగా నరుకుళ్ళ రాజేశ్వరి రికార్డ్ విజయం**





ప్రజాపక్షం/సత్తుపల్లి: స్థానిక సంస్థల ఎన్నికల్లో భార్యను సర్పంచిగా గెలిపించడం కోసం భర్త చేసిన పోరాటం అద్భుతమంటున్నారు కిష్టారం గ్రామస్థులు. సొంత పార్టీ వారు స్వతంత్ర అభ్యర్థులుగా మారి నామినేషన్ దాఖలు చేయడం. మరోవైపు విపక్షాల నుండి భారీగా నామినేషన్లు రావటంతో సవాల్ గా తీసుకుని, ఎన్నికల రంగంలో ప్రజలతో నడిచిన విజయంగా మలుచుకున్నాడు నరుకుళ్ళ అప్పారావు. భార్య గెలుపు కోసం భర్తగా, నాయకుడిగా అలుపెరగని పోరాటం చేసిన నరుకుళ్ళ అప్పారావు కృషికి ఫలితంగా, సర్పంచిగా నరుకుళ్ళ రాజేశ్వరి రికార్డ్ స్థాయిలో విజయం సాధించారు. ప్రజలతోనే నడిచిన రాజకీయ జీవితం నరుకుళ్ళది. బోళా శంకరుడిగా పేరున్న అప్పారావు ప్రత్యర్థులకు అందని ఎత్తులతో తన నాయకత్వాన్ని రుజువు చేసుకున్నారు. సమస్యలు ఎదురైనప్పుడల్లా వెనక్కి తగ్గకుండా ప్రజల పక్షాన నిలబడి పోరాడి, పాలన అంటే అధికార ప్రదర్శన కాదనిసేవ అనే భావనను ఆచరణలో చూపిస్తూ, చిన్న సమస్యైనా సరే పరిష్కారానికి కృషి చేయడమే ఆయన శైలిగా మార్చుకున్నారు. రాజకీయ ప్రయాణంలో ఎమ్మెల్యే రాగమయి మార్గదర్శకత్వం, రాష్ట్ర నాయకుడు దయానంద్ సహకారం కీలకంగా నిలిచాయి. వారి అనుభవం, వ్యూహాత్మక ఆలోచనలకు అంకితభావం తోడై, నరుకుళ్ళ విజయానికి బలమైన పునాది వేసింది. ఇది వ్యక్తిగత విజయం కాదనిప్రజల ఆశయాలకు దక్కిన గెలుపుగా స్థానికులు అభిప్రాయపడుతున్నారు.ఎన్నో సవాళ్లు, విమర్శలు ఎదురైనా ప్రజల మీదున్న అచంచల నమ్మకమే ఈ విజయానికి మూలమని నాయకులు చెబుతున్నారు.

# బుగ్గపాడులో బొడ్డు కుటుంబ ప్రభంజనం

**-పదికి పది వార్డులు క్లీన్‌స్వీప్**
**-సర్పంచ్‌గా బొడ్డు రోజా లక్ష్మి ఘన విజయం**





ప్రజాపక్షం/సత్తుపల్లి: మండల పరిధిలోని బుగ్గపాడు గ్రామ పంచాయతీ ఎన్నికల్లో రాజకీయ చరిత్రే మారిపోయింది. అధికార పార్టీ ప్రభావం బలంగా కనిపిస్తున్న నియోజకవర్గంలో ప్రతిపక్ష పార్టీ తరపున పోటీ చేసిన బొడ్డు రోజా లక్ష్మి పదికి పది వార్డులను తన ఖాతాలో వేసుకొని సర్పంచ్‌గా భారీ మెజారిటీతో ఘన విజయం సాధించారు. ఈ అద్భుత విజయానికి వెన్నెముకగా నిలిచింది ఆమె భర్త బొడ్డు శివ బాబు. ప్రజాసేవే లక్ష్యంగా, కులం మత భేదాలు లేకుండా అందరినీ ఆదుకునే శివ బాబు, గ్రామ ప్రజల గుండెల్లో చెరగని స్థానం సంపాదించుకున్నారు. “బుగ్గపాడు అంటే బొడ్డు శివ బాబు” అనే స్థాయికి ఆయనకు ఉన్న పేరు, ప్రఖ్యాతలే ఈ ఎన్నికల్లో విజయాన్ని మరింత సులభతరం చేశాయి.ఆపదలో ఉన్నవారికి అండగా నిలబడటం, నిరుపేదలకు చేయూత ఇవ్వడం శివ బాబు స్వభావంగా మారింది. వివాదాలకు దూరంగా, మంచి మనిషిగా పేరొందిన ఆయన, గ్రామంలోని ప్రతి ఇల్లు తన సొంత ఇల్లులా భావిస్తూ వ్యవహరిస్తారని స్థానికులు చెబుతున్నారు. తమ కుటుంబ సుఖదుఃఖాల్లో శివ బాబు దేవుడిలా కనిపిస్తాడని పలువురు గ్రామస్తులు భావోద్వేగంగా వెల్లడించారు.నమ్మకానికి ప్రతిరూపంగా నిలిచే శివ బాబు, నమ్మిన వారి కోసం ఎంతవరకైనా వెళ్లి న్యాయం జరిగే వరకు వెనక్కి తగ్గరని గ్రామ యువత చెబుతోంది. ఆయనపై ప్రజలు చూపిన అపారమైన అభిమానం ఫలితంగానే ప్రత్యర్థులకు ఒక్క స్థానాన్ని కూడా ఇవ్వకుండా బుగ్గపాడు పంచాయతీలో పూర్తి ఆధిపత్యాన్ని సాధించారని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.ఈ ఘన విజయం బుగ్గపాడు గ్రామంలో కొత్త పాలనా అధ్యాయానికి నాంది పలికిందని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## విలాసాలతో సమయాన్ని వృధా చేయవద్దు



ప్రజాపక్షం/అశ్వాపురం: విలాసాలతో సమయాన్ని వృధా చేయవద్దని సమయం ఎంతో విలువైనది అది గడిచిపోతే తిరిగి రాదని, చెడు వ్యసనాల జోలికి వెళ్లకుండా ఉన్నత శిఖరాలను అధిరోహించేలా ముందుకు సాగాలని అశ్వాపురం సిఐ అశోక్ రెడ్డి అన్నారు. అశ్వాపురం మండలంలోని మల్లెలమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులతో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐ చదువుకునే దశలో విద్యార్థులు సైబర్ నేరాలు, గంజాయి తదితర దురలవాట్లపై అవగాహన కల్పించారు. సాధ్యమైనంత వరకు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటేనే మంచి భవిష్యత్ ఉంటుందని సూచించారు. తల్లిదండ్రులు మీ భవిష్యత్ కోసం పడుతున్న కష్టాలను గుర్తు ఉంచుకుని బాగా చదవాలన్నారు. తల్లిదండ్రుల ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు పాటుపడాలని సూచించారు. చదువుతోనే సమాజంలో సరైన గుర్తింపు లభిస్తుందన్నారు. ఉపాధ్యాయులు కూడా విద్యార్థుల యొక్క తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## దోసపాటి చారిటబుల్ ట్రస్ట్ ఆర్థికసాయం



ప్రజాపక్షం/అశ్వాపురం: అశ్వాపురం మండలంలోని మిట్టగూడెం గ్రామ పంచాయితీలో గల గోపాలపురం గ్రామానికి చెందిన సత్యనారాయణరెడ్డి అనే వ్యక్తి ఓ వాహన ప్రమాదానికి గురై ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న దోసపాటి పిచ్చేశ్వరరావు శనివారం అతడి స్వగృహానికి వెళ్లి ప్రమాద బాధితుడి ఆరోగ్య స్థితిగతులను తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం చేయించుకోవాలని, ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో గడుపుడి పద్మ, నర్రా శ్రీనివాస్ పాల్గొన్నారు.

## అండర్ 14 వాలీబాల్‌కు మర్రికుంట యువకుడు



ప్రజాపక్షం/బూర్గంపాడు: అండర్ 14 వాలీబాల్ పోటీలకు బూర్గంపాడు మండలంలోని మర్రికుంట గ్రామానికి చెందిన యువకుడు బొర్రా లోకేష్ ఎంపికయ్యాడు. 69వ తెలంగాణ ఎస్‌జీఎఫ్ ఐయూ 4 రాష్ట్ర ఛాంపియన్‌షిప్ 26 నవంబర్ 2025 నుండి 28 నవంబర్ వరకు పెద్దపల్లి జిల్లాలో జరిగింది. ఈ రాష్ట్ర ఛాంపియన్‌షిప్‌లో భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లా సంయుక్త జట్టు బంగారు పతకాన్ని గెలుచుకున్నారు. ఈ జట్టులో బొర్రా లోక్ష్ 7వ తరగతి ఎంపికయ్యారు. కఠిన సాధన, క్రమశిక్షణతో ఆటలో రాణిస్తూ ఎంపికైన యువకుడిని గ్రామస్తులు, క్రీడాభిమానులు అభినందించారు. ఈ విజయం మర్రికుంట గ్రామంలోని యువతకు ప్రేరణగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు.

## మంగతాయారుకి పాయం నివాళి



ప్రజాపక్షం/బూర్గంపాడు: సారపాక గ్రామంలోకి ఐటిసి క్వార్టర్స్ నందు ఐటిసి పిఎస్‌పిడి హెచ్‌ఆర్ జీఎం శ్యామ్ కిరణ్ నాయనమ్మ మంగతాయారు అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న పినపాక ఎంఎల్ఏ పాయం వెంకటేశ్వర్లు వారి నివాసానికి చేరుకొని పార్థివదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ భజన సతీష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మారం వెంకటేశ్వరరెడ్డి, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఐటిసి యూనిట్ హెడ్ శ్యామ్ కిరణ్ నానమ్మ పార్థివదేహానికి నివాళులర్పించిన బూసిరెడ్డి

ఐటిసి పిఎస్‌పిడి యూనిట్ హెడ్ శ్యామ్ కిరణ్ నాయనమ్మ మంగతాయారు శనివారం మృతి చెందారు. ఈవిషయం తెలుసుకున్న అంతర్జాతీయ గాంధీపథం నాయకులు, రోటరీ ఇంటర్నేషనల్ రెండు తెలుగు రాష్ట్రాల మాజీ గవర్నరు డాక్టర్ బూసిరెడ్డి శంకర్‌రెడ్డి పార్థివదేహానికి సందర్శించి, పూలమాల వేసి ఆత్మీయ నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని వ్యక్తపరిచారు.

## కోడి పందాలు, జూదం ఆడినా కఠిన చర్యలు

ప్రజాపక్షం/సత్తుపల్లి: సంక్రాంతి పండుగ సందర్భంగా ఎవరైనా కోళ్ళపందేలు వేయుటకు శిబిరాలు నిర్వహించినా, జూదం ఆడినా, కోళ్ళ పందేలు వేసిన, కత్తులు కట్టినా వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుని, కోడి పందేలు వేసిన వారిపై పోలీస్ స్టేషన్ నందు ప్రత్యేక నిఘా షీట్లు తెరచి, బైండ్ ఓవర్ కూడా చేస్తామని శనివారం విడుదల చేసిన ప్రకటనలో సిఐ టి. శ్రీహరి హెచ్చరించారు. రాబోవు రోజులలో సెలవులు ఎక్కువగా ఉన్న నేపధ్యంలో ఊర్లకు వెళ్ళే వారు ఇండ్లకు తాళాలు వేసి, ఇంట్లో ఎలాంటి విలువైన ఆభరణాలు పెట్టకుండా సరైన జాగ్రతలు తీసుకొని వెళ్లవలెనని, పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని సూచించారు.

# ప్రపంచస్థాయి పోటీలకు విద్యార్థులను సన్నద్ధం చేయాలి

**-పిల్లలకు ఇచ్చే ఆస్తి విద్య మాత్రమే**
**-విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయాలి**
**-జిల్లా స్థాయి ఇన్‌స్పైర్‌ను ప్రారంభించిన మంత్రి తుమ్మల**





**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ప్రపంచ స్థాయి పోటీలకు మన విద్యార్థులను సన్నద్ధం చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. శనివారం ఖమ్మం నగరం బల్లేపల్లిలోని ఎస్‌ఎఫ్ఎస్ స్కూల్‌లో జిల్లా స్థాయి ఇన్‌స్పైర్‌ను కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ 900 ఎగ్జిబిట్స్ జిల్లా స్థాయి వైజ్ఞానిక ఎగ్జిబిషన్‌కు రావడం మన పిల్లల సృజనాత్మకతకు నిదర్శనమన్నారు. ఇది చాలా సంతోషకరమన్నారు. విజ్ఞాన ప్రదర్శన వల్ల పిల్లలకు మెరుగైన భవిష్యత్తు లభిస్తుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో తల్లిదండ్రులు పడిన కష్టాలను చూసి కొంత మంది ఆడపిల్లలు ఆలోచించి వ్యవసాయ పనులను ఒకే యంత్రం చేసేలా తయారు చేశారన్నారు. సమాజంలో ఉన్న సమస్యల పరిష్కారం కోసం విజ్ఞానాన్ని వినియోగిస్తూ చిన్న చిన్న యంత్రాలను విద్యార్థులు తయారు చేయడం మంచి పరిణామమని తెలిపారు. దేశ మాజీ రాష్ట్రపతి, మహనీయులు అబ్దుల్ కలాం చిన్నతనంలో సరిగ్గా ఆహారం లేకపోయినా బాగా చదువుకుని దేశ అత్యున్నత స్థాయికి చేరుకున్నారన్నారు. అబ్దుల్ కలాం సూచించినవిధంగా పిల్లలు గొప్ప గొప్ప ఆలోచనలు చేయాలని, కలలు కనండి వాటిని సహకారం చేసుకోవాలన్నారు. విద్య లేకపోతే ఎటువంటి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ఎన్ని చేసినా ఉపయోగం ఉండదని మన పిల్లలకు ఇచ్చే గొప్ప ఆస్తి విద్య మాత్రమేనన్నారు. కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జిల్లా స్థాయి ఇన్‌స్పైర్ వైజ్ఞానిక ఎగ్జిబిషన్‌కు 900లకు పైగా ఎగ్జిబిట్స్ రావడం చాలా సంతోషకరమన్నారు. పిల్లల్లో సైంటిఫిక్ టెంపర్ పెంపు కోసం ఇటువంటి వైజ్ఞానిక ఎగ్జిబిషన్‌లు ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిఈవో చైతన్య జైని, మార్కెట్ కమిటీ ఛైర్మన్ యరగర్ల హన్మంతరావు, కార్పొరేటర్లు మలీదు వెంకటేశ్వర్లు, కమర్తపు మురళి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నతస్థాయికి ఎదగాలి

**-చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి**
**-విద్యార్థులకు యూనిఫామ్ పంపిణీ కార్యక్రమంలో ఎస్సై రామారావు**






**ప్రజాపక్షం/వైరా:** విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నతస్థాయికి ఎదగాలని వైరా ఎస్సై పుప్పాల రామారావు అన్నారు. శనివారం వైరాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థిని, విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి గ్రామానికి చెందిన ఎస్సై రామారావు తల్లిదండ్రులైన స్వర్గీయ పుప్పాల జగన్నాధం కుమారులైన పుప్పాల వెంకన్న, పుప్పాల చందర్‌రావు, బాల రామారావు 70 మంది వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు రూ.50వేలు విలువ చేసే ఏకరూప దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై రామారావు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదిగితే తల్లిదండ్రులు ఎంతో సంతోషాసితరని ప్రస్తుతం విద్యార్థులు చెడు వ్యసనాలకు అలవాట్లకు బానిస కావద్దని బంగారు భవిష్యత్తును పాడు చేసుకోవద్దని సూచించారు. తమ తల్లిదండ్రులు జ్ఞాపకార్థం విద్యార్థులకు మా కుటుంబ సభ్యులు చేతనందించడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రిన్సిపాల్ నవ్య జ్యోతి మాట్లాడుతూ కళాశాలలోని సమస్యలు తెలుసుకున్న ఎస్సై రామారావు వెంటనే స్పందించి విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేయడం ఎంతో ఆనందంగా ఉందని ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

# జమలాపురం అభివృద్ధికి బాటలు వేస్తా

**- అభివృద్ధిలో జమలాపురం గ్రామాన్ని ఆదర్శంగా నిలుపుతా**
**- జమలాపురం సర్పంచ్ తుళ్లూరు నిర్మలకుమారి**



**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** ఇప్పటి వరకు జమలాపురం గ్రామ అభివృద్ధి, ప్రజా సేవే లక్ష్యంగా తన భర్త కేఎన్ఆర్ గ్రానైట్ అధినేత తుళ్లూరు కోటేశ్వరరావు సహకారంతో గ్రామ అభివృద్ధికి ఇతోధికంగా సేవలందించామని, జమలాపురం సర్పంచ్‌గా గ్రామ అభివృద్ధికి బాటలు వేస్తానని సర్పంచ్ తుళ్లూరు నిర్మలకుమారి పేర్కొన్నారు. మహిళలు రాజకీయాల్లో రాణించాలని ప్రభుత్వం మహిళలకు సర్పంచ్ స్థానాలకు అవకాశం కల్పించందని, దీనిని సద్వినియోగం చేసుకుని జమలాపురం సర్పంచ్‌గా పోటీ చేయగా అన్ని పార్టీల నాయకులు, ప్రజలు తనపై నమ్మకం ఉంచి సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకోవటం జరిగిందని తెలిపారు. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రజా సేవ, గ్రామాభివృద్ధి లక్ష్యంగా పనిచేసిన వారికి పార్టీపరంగా, వ్యక్తిగతంగా సర్పంచ్ స్థానాలు దక్కాయని అన్నారు. తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన జమలాపురం శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ ప్రాగంణంలో ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం కోట్ల రూపాయలతో వకుళమాత స్టేడియాన్ని ఏర్పాటు చేయటం జరిగిందని తెలిపారు. అదేవిధంగా ఎర్రుపాలెం మండలంలో విస్తృత స్థాయిలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, తాము చేస్తున్న ప్రజా సేవను చూసి జమలాపురం గ్రామస్తులు తమకు పట్టం కట్టి ఏకగ్రీవంగా ఎన్నుకోవటం జరిగిందని తెలిపారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా జమలాపురం గ్రామాన్ని అభివృద్ధిలో ఆదర్శంగా నిలుపుతానని అన్నారు. తాను సర్పంచ్ గా ఎన్నిక కావడానికి గ్రామస్తులంతా ఏకాభిప్రాయంతో ఉండడం ఎంతో సంతోషంగా ఉందని, అదేవిధంగా గ్రామాభివృద్ధిలో కూడా అందరూ ఒకే మాటపై నిలిచి తనకు పూర్తి సహకారం అందించాలని నిర్మలాకుమారి కోరారు. గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని, ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎలాంటి సమస్యలు వచ్చినా పరిష్కార దిశగా పనిచేస్తానన్నారు. గ్రామపంచాయతీని మోడల్ పంచాయతీగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. పుట్టినిల్లు, మెట్టినిల్లు జమలాపురం కావడంతో తనకు ఇంకా బాధ్యత పెరిగిందని అన్నారు. అలాగే తన తాత స్వర్గీయ ముల్పూరి వెంకటరత్నం, తన తండ్రి ముల్పూరి జగపతిరావు కూడా గ్రామ అభివృద్ధికి తోదికంగా సేవలు అందించారన్నారు. గతంలో ఎటువంటి ప్రజాప్రతినిధిగా లేకుండానే గ్రామ ప్రజలకు సేవలందించడం ఎంతో సంతృప్తిని ఇచ్చిందని, నేడు సర్పంచ్‌గా గెలుపొందడంతో గ్రామ అభివృద్ధిలో రాజీ పడకుండా పనిచేస్తానని హామీ ఇచ్చారు.

## జమలాపురం ఆలయానికి రాజుపాలెం సర్పంచ్ పాదయాత్ర



**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** ఈ నెల 11వ తేదీన జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో రాజుపాలెం గ్రామ సర్పంచ్‌గా విజయం సాధించిన గురజాల మరియమ్మ, ఉప సర్పంచ్ కోగంటి భాగ్యమ్మల ఆధ్వర్యంలో కూటమి పార్టీ శ్రేణులు శనివారం జమలాపురం శ్రీ వెంకటేశ్వరస్వామి వారి ఆలయాన్ని దర్శించుకున్నారు. రాజుపాలెం, నారాయణపురం గ్రామాలకు చెందిన కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున నారాయణపురం నుండి జమలాపురం ఆలయం వరకు పాదయాత్రగా నడిచి వచ్చి వెంకటేశ్వరస్వామి వారిని దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు రాజుపాలెం సొసైటీ మాజీ అధ్యక్షులు కోగంటి సత్యనారాయణ, ఎర్రమల వెంకటనర్సిరెడ్డి, మాజీ సర్పంచ్ పామర్తి వెంకటేశ్వరరావు, చిట్టిబొమ్మల యాదాద్రి, బ్రహ్మానందరెడ్డి, యరమల చిన్నవెంకటేశ్వరరెడ్డి, సింహాద్రి, వేముల శ్రీనివాసరావు, కోగంటి వెంకట నరసింహారావు, రామకృష్ణ, బెజవాడ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



**ప్రజాపక్షం/ మధిర :** మధిర పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క కృషితో మంజూరైన సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. మధిర మండలంలోని పలువురికి మంజూరైన సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నర్సింహారావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, పట్టణ అధ్యక్షులు మిరియాల వెంకటరమణగుప్త చేతుల మీదుగా పంపిణీ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణరెడ్డి, డైరెక్టర్ బాణావత్ వెంకటరమణనాయక్, మండల బిసిసెల్ అధ్యక్షులు చిలువేరు బుచ్చి రామయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాణావత్ వెంకటరరమణనాయక్, కర్నాటిరామారావు, షేక్.జహంగీర్, బిట్రా ఉద్దండయ్యా,ఓబులులక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

## అబద్ధాల కోరు కాంగ్రెస్ : లింగాల



**ప్రజాపక్షం/ మధిర :** తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అబద్ధాలు ప్రచారం చేస్తూ ప్రజలను మోసం చేస్తుందని మాజీ జెడ్పి చైర్మన్, బిఆర్ఎస్ మధిర నియోజకవర్గ ఇన్‌చార్జి లింగాల కమల్‌రాజు అన్నారు. శనివారం మధిర మండలం నిధాన పురం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన హాజరై మాట్లాడారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయకపోతే సంక్షేమ పథకాలు రానివ్వకుండా చేస్తామని కాంగ్రెస్ నాయకులు బెదిరించారని అన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా రెండు సంవత్సరాలు పూర్తి అయినా ఇంకా అబద్ధాలు చెప్పడం సిగ్గుచేటని విమర్శించారు. అయినా ప్రజలు కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా అనేక పంచాయతీలు బిఆర్ఎస్ పార్టీ గెలిచిందని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు, మండల నాయకులు అమరవాది కోటిరెడ్డి, వెంపటి నాగేశ్వరరావు, పట్టణ నాయకులు అరిగె శ్రీనివాసరావు, వంకాయలపాటి నాగేశ్వరరావు, మేశపోగు, రాహేలు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడ సర్పంచ్ చిన్నబ్బాయికి శుభాకాంక్షలు



**ప్రజాపక్షం/ తల్లాడ :** తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్‌గా 777 ఓట్ల మెజార్టీతో గెలిచిన పెరిక నాగేశ్వరరావు (చిన్నబ్బాయి)ని తల్లాడ మండల అధ్యక్షులు సరికొండ శ్రీనివాస రాజు శనివారం ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లాడ గ్రామపంచాయతీ అభివృద్ధి విషయంలో, పాలకమండలికి ఎల్లప్పుడూ తమవంతు సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు.

## ఘనంగా ఫుడ్ ఫెస్టివల్




**ప్రజాపక్షం/ మధిర :** మధిర పట్టణంలోని భరత్ విద్యానికేతన్‌లో శనివారం ఘనంగా ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. భరత్ విద్యానికేతన్ కరస్పాండెంట్ విద్యాలత అమ్మ చేతి వంట ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. అదేవిధంగా స్ట్రీట్ ఫుడ్ వల్ల కలిగే నష్టాలను, ఆరోగ్య సమస్యలను ఇంటి భోజనం గొప్పతనాన్ని వివరించారు. ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమ విజయవంతానికి సహకరించిన తల్లిదండ్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భరత్ విద్యాసంస్థల ప్రిన్సిపాల్ జింకల కోటేశ్వరరావు, ఉమా, డీన్ రవీంద్రరెడ్డి, ప్రైమరీ ఇన్‌చార్జి బెల్లంకొండ స్రవంతి, ఉపాధ్యాయులు ధనుషా, లావణ్య,, ప్రశాంతి, పూజిత, స్వాతి, నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో సహకార సంఘాల ఎన్నికలు..!



-డీసీసీబీ, సొసైటీ పాలకవర్గాల రద్దు తో సందడి
-పీఏసీఎస్ లకు పర్సన్ ఇంచార్జీలను నియామకం
-ఎన్నికలా...నామినేటేడా...



**ప్రజాపక్షం-నేలకొండపల్లి :** జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డీసీసీబీ), ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు (పీఏసీఎస్) పాలకవర్గాలకు త్వరలోనే ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుంది. ఇందుకోసం ప్రస్తుతం ఉన్న పాలకవర్గాలను రద్దు చేస్తూ ఉత్తర్వలు జారీ చేసింది. ఏడాదిన్నక కిందటే పాలకవర్గాలు గడువు ముగిసిపోయింది. అయితే ప్రభుత్వం ఆరు నెలల కోకసారి ఆయా పాలకవర్గాల గడువు ను పోడిగిస్తూ వస్తోంది. ప్రస్తుత పాలకవర్గాల గడువు ను ఈ సారి పొడిగించకుండా ఎన్నికలు నిర్వహించాలన్న నిర్ణయానికి వచ్చింది. ఇందులో భాగంగానే ఆయా పాలకవర్గాల ను రద్దు చేసింది. డీసీసీబీ కి జిల్లా కలెక్టర్ ను పర్సన్ ఇంచార్జీ గా నియమించారు. ఆయా సొసైటీల కు పర్సన్ ఇంచార్జీలు గా అధికారులను నియమించారు. సొసైటీ ఎన్నికలు నిర్వహించే వరకు వీరి ఆధ్వర్యంలో సహకార సంఘాలు పని చేయనున్నాయి.

### గతేడాది కాంగ్రెస్ చేతికి వచ్చిన డీసీసీబీ...

జిల్లాలో మారిన రాజకీయ పరిస్థితుల దృష్ట్యా జిల్లా కేంద్ర సహకార బ్యాంకు కాంగ్రెస్ చేతికి వచ్చింది. 2020 లో ఫిబ్రవరి లో డీసీసీబీ, సొసైటీ లకు ఎన్నికలు జరిగాయి. డీసీసీబీ, ఖమ్మం ఉమ్మడి జిల్లాలో 98 ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలకు ఎన్నికలు జరిగాయి. గతేడాది ఫిబ్రవరి లోనే పాలకవర్గాలు పదవీ కాలం ముగిసింది. బీఆర్ఎస్ పాలన లో డీసీసీబీ చైర్మన్ గా కురాకుల నాగేశ్వరరావు వ్యవహరించారు. అయితే ఆ తరువాత రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. డీసీసీబీ లోని కొందరు డైరెక్టర్లు కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గు చూపారు. దీంతో డి.వెంకటేశ్వరరావు డీసీసీబీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారు. తరువాత రెండో సారి ఆగస్టు 14 తేదిన గడువు పొడిగించారు.

### ఎన్నికలా....నామినేటేడా...

తెలంగాణ ప్రభుత్వం ఇటీవల రాష్ట్ర మంత్రులు సొసైటీ లకు ఎన్నికలు కాకుండా...నామినేటేడ్ చేయాలని ఆలోచనలో ఉన్నట్లు ప్రకటించంతో ఆశావాహలు అప్పుడే క్యూ కట్టారు. పాలకవర్గాలను రద్దు చేస్తూ ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వలు జారీ చేయటంతో మళ్లీ సందడి నెలకొంది. జిల్లాలోని 98 ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలకు ఎన్నికలు నిర్వహిస్తారా...లేకా...పదవులను నామినేటేడ్ చేస్తారా అనే విషయం పై గ్రామాలలో చర్చంశనీయంగా మారింది. నేలకొండపల్లి మండలం లోనే ఎక్కువగా సొసైటీలు ఉన్నాయి. మొత్తం 10 సంఘాలు ఉన్నాయి. వాటిలో నేలకొండపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం జిల్లాలోనే అతి పెద్ద సొసైటీ గా ఉంది. 20 గ్రామాల పరిధి ఈ సొసైటీ కి ఉంది. దాదాపు 5 వేల కు పైగా సభ్యులు కూడ ఉన్నారు. ఈ సొసైటీ పై కాంగ్రెస్ నాయకులు గురి పెట్టారు. నామినేటేడ్ చేస్తే ఏ గ్రామం నుంచి ఎవరిని డైరెక్టర్ గా తీసుకోవాలని కసరత్తు ప్రారంభించారు. చైర్మన్ గా పోటీ పడే వారి సంఖ్య అరడజన్ మంది అప్పుడే క్యూ కట్టారు. పంచాయతీ ఎన్నికల జోష్ తగ్గకముందే సొసైటీ సందడి గ్రామాలలో కనిపిస్తుంది. మోటాపురం, బోదులబండ, పైనంపల్లి, రాజారాంపేట, మండ్రాజుపల్లి, నాచేపల్లి, చెన్నారం ,రామచంద్రాపురం, రాజేశ్వరపురం సొసైటీలలో తాజా మాజీలతో పాటు, పంచాయతీలో ఓటమి పాలైన వారు సైతం బరిలో నిలిచేందుకు అనుచరగణం ను సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. మొత్తం మీద ఖమ్మం ఉమ్మడి జిల్లాలో సొసైటీ సందడి మొదలుకానున్నాదా....వేచి చూడాల్సిందే మరి.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు




జిల్లా వ్యాప్తంగా వాహనాల తనిఖీలు

**ప్రజాపక్షం/ఖమ్మం క్రైం :** రాత్రివేళ పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు పోలీసుశాఖ పటిష్ట భద్రతాచర్యలు చేపడుతోందని పోలీసు కమిషనర్ సునీల్‌దత్ తెలిపారు. దీనిలో భాగంగా శుక్రవారం రాత్రి అడిషనల్ డిసిపి లా అండ్ ఆడర్ ప్రసాద్‌రావు పర్యవేక్షణలో జిల్లా వ్యాప్తాంగా ఎక్కడికక్కడ వాహనాల తనిఖీలు చేపట్టారు. మద్యం సేంవించి వాహనాలు నడుపుతున్న వారిని మౌత్ఎనలైజర్‌తో తనిఖీలు చేపట్టడంతో పాటు పలువురు అనుమానితుల నుంచి మొబైల్ చెక్ ద్వారా వేలిముద్రలు సేకరించారు. డ్రెంకన్ డ్రైవ్‌లో పట్టుబడిన వారిపై కేసులు నమోదుచేసి న్యాయస్థానంలో జైలుశిక్ష, జరిమానా విధించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ డ్రైవ్ నిరంతరం కొనసాగుతుందన్నారు. జిల్లాలో గుర్తించిన బ్లాక్ స్పాట్‌ల వద్ద వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు బారికేడ్లు, ట్రాఫిక్ సిగ్నాల్స్, బ్లింక్ లైట్లు, ప్రమాద హెచ్చరిక సూచిక బోర్డులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. హెల్మెట్ ధరించకపోవడం, ర్యాష్, మద్యం సేవించి వాహనాలు నడపడం వలనే ద్విచక్ర వాహనదారులు రోడ్డు ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోవడం, క్షతగాత్రులు కావడానికి కారణమని నివేదికలు చెపుతున్నాయన్నారు. ఈ నేపధ్యంలో జిల్లా వ్యాప్తాంగా అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలో నిత్యం వాహనాల తనిఖీలు చేపట్టాలని పోలీసు అధికారులు, ఎస్‌హెచ్ఓలను ఆదేశించడం జరిగిందని పోలీసుకమిషనర్ పేర్కొన్నారు. ప్రధానంగా మద్యం సేవించి వాహనాలను నడిపేవారిపై ప్రత్యేక ఫోకస్ పెట్టాలని ఆదేశించినట్లు తెలిపారు.

# ప్లాస్టిక్ కవర్లను సీజ్ చేసిన మున్సిపల్ కమిషనర్



షాపు నిర్వాహకుడిపై ఫైన్



**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపాల్ కమీషనర్ గురులింగం శనివారం వైరాలో పలు ప్లాస్టిక్ షాపుల అమ్మకాలపై తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌బిహెచ్ బ్యాంకు సమీపంలో ఉన్న మార్వాడి షాపులో అక్రమంగా నిల్వ ఉంచిన ప్లాస్టిక్ నిల్వలను గుర్తించి వాటిని సీజ్ చేశారు. అనంతరం షాపు నిర్వాహకుడిపై ఫైన్ విధించారు. ఈ సందర్భంగా కమీషనర్ గురులింగం మాట్లాడుతూ ప్లాస్టిక్ నిషేదం ఉందని, ఎవరైనా ప్లాస్టిక్ ఊర్లో గ్లాసుల షాపుల్లో అమ్మకాలు చేసిన అట్టి షాపులపై కఠినమైన చర్యలు తీసుకోవడంతో పాటు పోలీస్ వారు సహకారంతో కేసులు కూడా నమోదు చేయడం జరుగుతుందని, ఫైన్ వేయడం జరుగుతుందని తెలిపారు. మన ప్రాంత శుభ్రతకు ప్లాస్టిక్ అనే భూతాన్ని తరిమి కొట్టేందుకు అందరూ ముందుకు రావాలని చేయి చేయి కలుపుదాం, ప్లాస్టిక్‌ను పారద్రోలదాం అనే నినాదంతో ప్రతిఒక్కరికి ముందుకు సాగాలని ఆయన తెలిపారు. ముఖ్యంగా వైరా మున్సిపాలిటీ పరిధిలోని వ్యాపార సముదాయాలు నిర్వాహకులు ప్లాస్టిక్ కవర్లను నిషేధించడం జరిగిందని, ప్లాస్టిక్ అమ్మకాలు చేయవద్దని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాల్ శానిటేషన్ అధికారి వీరన్యన, వెంకట్రావు, నాగరాజు, పలువురు మున్సిపాల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ అధికారులతో ఎమ్మెల్యే పాయం సమీక్ష సమావేశం



**ప్రజాపక్షం/మణుగూరు:** పినపాక మున్సిపాలిటీ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, ప్రజలకు అందుతున్న మౌలిక వసతులు, పారిశుధ్యం, తాగునీటి సరఫరా, రహదారులు, వీధి దీపాల నిర్వహణ తదితర అంశాలపై పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు శనివారం మున్సిపాలిటీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సమస్యలను తక్షణమే గుర్తించి వేగంగా పరిష్కరించాలని, పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా నిర్ణీత గడువుల్లో పనులు పూర్తి చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సమర్థవంతమైన, బాధ్యతాయుత పాలన అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. అదే విధంగా సిసి రోడ్లు, సైడ్ డ్రైన్ కాలువల పనులను అడిగి తెలుసుకుని అనంతరం ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలుపై ప్రత్యేకంగా చర్చించి, అర్హులైన లబ్ధిదారులకు ఇళ్లు వేగంగా మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని, ప్రక్రియలో పారదర్శకత పాటించాలని అధికారులను ఆదేశించారు.

## 22న గ్రామపంచాయతీ మొదటి సమావేశం

**ప్రజాపక్షం/మణుగూరు:** గ్రామపంచాయతీల 2వ సాధారణ ఎన్నికలు 2025 అనంతరం మణుగూరు మండలంలోని అన్ని గ్రామపంచాయతీలలో ఈ నెల 22వ తేదీన గ్రామపంచాయతీ మొదటి సమావేశం నిర్వహించబడుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి తేళ్లూరి శ్రీనివాసరావు తెలిపారు. ఈ సమావేశంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు, వార్డు సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం, తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ చట్టం2018 నిబంధనల ప్రకారం నిర్వహించబడుతుందని తెలిపారు. ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని సంబంధిత ప్రత్యేక అధికారి లేదా గ్రామపంచాయతీ కార్యదర్శి నిర్వహిస్తారన్నారు. ఈ కార్యక్రమానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయవలసిందిగా గ్రామపంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలు, ప్రజాప్రతినిధులు సహకరించి శాంతియుతంగా, సజావుగా విజయవంతం చేయాలని కోరడమైనది.

## శబరిమలకు పయనమైన అయ్యప్ప స్వాములు



**ప్రజాపక్షం/గుండాల :** అయ్యప్పస్వాములు 41రోజులపాటు కఠిన దీక్షచేపట్టి శనివారం ఇరుముడులతో శబరిమలకు బయలు దేరారు. స్థానిక రామాలయంలో నటరాజగురుస్వామి ఆధ్వర్యంలో హోమం, అయ్యప్పలకు అభిషేకం నిర్వహించారు. అనంతరం స్వాములు ఇరుముడికట్టారు. మండలకేంద్రంలో నగరసంకీర్తన చేశారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు యాసారపు రవి, సురేష్, లక్ష్మినారాయణ, ఉపెందర్, యాకరాజు, యాకయ్య, కలాం, పిల్లిక్రిష్ణ, నూకరాజు, బి రమేష్, శ్రీను, గోపాల్, సుదాకర్, వైశ్యాం పాల్గొన్నారు.

## టిడిపి వార్డు మెంబర్లకు సన్మానం



**ప్రజాపక్షం/ తల్లాడ :** తల్లాడ మేజర్ పంచాయతీకి ఇటీవల జరిగిన ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపర్చిన టిడిపి 5 వార్డులు పోటీ చేస్తే 4 వార్డులు గెలవటం జరిగింది. శనివారం ఖమ్మం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులుఉ బక్కిన్ని నరసింహులు చేతుల మీదుగా వార్డు సభ్యులుగా గెలుపొందిన పెరిక శ్రీలేఖ, సరికొండ శ్రీనివాసరాజు, గుంటుపల్లి కుమారి, ముకర దోనేష్‌లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా టిడిపి నాయకులు వాసిరెడ్డి రామనాథం, కేతినేని హరీష్, టిడిపి మండల నాయకులు ధూపాటి భద్రరాజు, సరికొండ శ్రీనివాసరాజు, కొమ్మినేని రామయ్య, సత్యనారాయణ, మొక్క కృష్ణార్జున్, పెరిక కిట్టు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌ల కోసం సమస్యలు ఎదురుచూపు




**ప్రజాపక్షం/ తిరుమలాయపాలెం :** తిరుమలాయపాలెం మండలంలో మొత్తం 40 గ్రామపంచాయతీ పరిధిలో ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో 22మంది మహిళలు, 18మంది పురుషులు సర్పంచ్‌లుగా ఎన్నికయ్యారు. వీరంతా ఈ నెల 22 సోమవారం తమ గ్రామపంచాయతీల్లో ఉపసర్పంచ్‌లు, వార్డు మెంబర్లతో కలిసి ప్రమాణ స్వీకారం చేయనున్నారు. 40 గ్రామపంచాయతీల పరిధిలో మొత్తం 59,771 ఓటర్లు ఉండగా దీనిలో 24,557మంది పురుషులు, 26,213మంది మహిళా ఓటర్లు ఉన్నారు. మండల వ్యాప్తంగా పురుషుల కంటే 1656మంది మహిళా ఓటర్లు ఎక్కువగా ఉన్నారు. నూతనంగా గ్రామపంచాయతీ పాలకవర్గాలకు గ్రామాల్లో సమస్యలు ఎదురు చూస్తున్నాయి. సుమారు రెండు సంవత్సరాలుగా సర్పంచ్‌ల పదవి కాలం లేకపోవడంతో ప్రత్యేక అధికారులు పంచాయతీ కార్యదర్శుల పాలనలో గ్రామాల అభివృద్ధి కుంటుపడింది. గత ప్రభుత్వ సమయంలోనే గ్రామాలకు నిధులు నిలిపివేయగా ఆతర్వాత రెండు సంవత్సరాలు సర్పంచ్ పదవికాలం ముగిసినప్పటికీ ఎన్నికలు జరగకపోవడంతో అప్పటి నుండి ప్రత్యేక పాలనలో పంచాయతీ కార్యదర్శులు తమ సొంత వేతనాలను సైతం ఖర్చు చేసి గ్రామాల పారిశుధ్య కార్యక్రమాలకు మిషన్ భగీరథ పైప్‌లైన్ల మరమ్మత్తులకు ఖర్చు చేసి బిల్లులు రాక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇప్పుడు నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లకు పాలకవర్గానికి గ్రామాల్లో సమస్యలు ఎదురు చూస్తున్నాయి. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి నిధులు విడుదల చేసి నూతన సర్పంచ్‌ల ద్వారా గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించాల్సిన అవసంర ఎంతైనా ఉందని ప్రజలు భావిస్తున్నారు.

# సంక్రాంతి నాటికి ధంసలాపురం ఆర్‌వోబి పూర్తి

**-దేవరపల్లి జాతీయ రహదారితో పలు రాష్ట్రాలు అనుసంధానం**
**-మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**





**ప్రజాపక్షం/ ఖమ్మం :** ఖమ్మం దేవరపల్లి జాతీయ రహదారికి సంబంధించి ఆర్‌వోబి పనులను సంక్రాంతి నాటికి పూర్తి చేయనున్నట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్యలతో కలిసి శనివారం హైవే పనులను పరిశీలించారు. గ్రీన్ ఫీల్డ్ హైవే , ఆర్‌వోబి, మున్నేరు బ్రిడ్జి వంతెన పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడుతూ గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణ పనులు శరవేగంగా పూర్తి చేయాలని ఆయన కోరారు. 160 కిలో మీటర్ల జాతీయ రహదారి పూర్తి కావడం వల్ల గంటన్నర సమయంలో రాజమండ్రి వెళ్లవచ్చునన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఈ రహదారి ఉపయోగపడడంతో పాటు ఉత్తర, దక్షిణ భారతదేశాన్ని అనుసంధానం చేసే క్రమంలో పలు రాష్ట్రాలతో రహదారి సౌకర్యం ఏర్పడుతుందన్నారు. ఆర్‌వోబి నిర్మాణానికి సంబంధించి హైటెన్షన్ విద్యుత్ లైన్స్ తరలింపు, భూ సేకరణ వంటి అన్ని పనులు పూర్తి చేశామని తెలిపారు. ఒక వైపు రైల్వే బ్రిడ్జి పూర్తి చేస్తే రాజమండ్రి వరకు ఈ రోడ్డు ఉపయోగపడుతుందన్నారు. ఖమ్మం జిల్లా అభివృద్ధిలో జాతీయ రహదారులు ఉపయోగపడతాయని తుమ్మల తెలిపారు. రైల్వే శాఖతో సమన్వయం చేసుకుంటూ పనులు త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. రూ. 3,500కోట్లతో నిర్మించే ఈ జాతీయ రహదారికి సంబంధించి చిన్న చిన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్‌కు సూచించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగు సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ యరగర్ల హన్మంతరావు, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

# నేటి జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి : సిపి



**ప్రజాపక్షం/ఖమ్మం క్రైం :** నేడు జరగనున్న జాతీయలోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని పోలీసు కమిషనర్ సునిల్ దత్ విజ్ఞా ప్తి చేశారు. చిన్నచిన్న విషయాలకు కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయంతో పాటు ఆర్థికంగా నష్టపోకుండా ఇరువర్గాల వారు జాతీయలోక్ అదాలత్‌కు హాజరై పరస్పర సమ్మతితో సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. రాజీచేసుకునే అవకాశం ఉన్న వివిధ రకాల కేసులు, క్రిమినల్ కంపౌండ్ కేసులు, సివిల్, ఆస్తి తగాదాలు, భర్యభర్తలు, కుటుంబ సమస్యలు, డ్రంకన్‌డ్రైవ్, మోటారు వాహన చట్టం ఉల్లంఘనలు, చెక్‌బౌన్స్, బ్యాంక్‌రికవరీ తదితర కేసులను ఈ జాతీయలోక్ అదాలత్‌లో పరిష్కరించుకోవచ్చని సిపి తెలిపారు. న్యాయశాఖ అందిస్తున్న ఈ అవకాశాన్ని కక్షిదారులు వినియోగించుకోవాలని ఆయన సూచించారు.

# లోపభూయిష్టంగా సైన్స్ ఫెయిర్ నిర్వహణ

**- డిఆర్‌వోకు ఏఐఎస్‌ఎఫ్ వినతి**




**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** విద్యార్థులకు వసతుల కల్పనలో జిల్లా విద్యాశాఖ విఫలమైందని, లోపభూయిష్టంగా సైన్స్ ఫెయిర్ నిర్వహ ణ ఉందని ఏఐఎస్‌ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యు లు ఇటికాల రామకృష్ణ తెలిపారు. ఏఐఎస్‌ఎఫ్ ఖమ్మం జిల్లా సమితి ఆధ్వర్యంలో డిఆర్‌వో ఎ. పద్మశ్రీకి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఇటికాల రామకృష్ణ మాట్లాడుతూ జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సైన్స్‌ఫెయిర్ కార్యక్రమం ప్రచార ఆర్బాటమే తప్ప సౌకర్యాలు కల్పించలేదన్నారు. సైన్స్‌ఫెయిర్ వీక్షించేందుకు వచ్చిన విద్యార్థులకు వసతులు కల్పించకపోవడంతో ఇబ్బందులు పడ్డారన్నారు. ట్రాలీ ఆటోల్లో విద్యార్థులు రావడం వల్ల ప్రమాదాలు జరిగే ప్రమాదం ఉందన్నారు. విద్యార్థులకు ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లా కలెక్టర్ సైన్స్‌ఫెయిర్‌పై దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్‌ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి శివానాయక్, గోపి, పవన్, నరేందర్, కిరణ్ పాల్గొన్నారు.

# మేనేజ్‌మెంట్ విద్యార్థులకు స్వాగత వేడుకలు






**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఎస్‌బిఐటి కళాశాలలో మేనేజ్‌మెంట్ విద్యార్థుల స్వాగత వేడుకలను ఘనంగా నిర్వహించారు. శనివారం కళాశాల ఆవరణలో నిర్వహించే ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రంగంలో, వ్యాపారంలో కీలకంగా నిలిచేది మేనేజ్‌మెంట్ విభాగమేనన్నారు. ఆర్థిక వ్యవహారాలపై ప్రణాళిక లేకపోవడం వల్ల ఎంతో మంది ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. మేనేజ్‌మెంట్ విద్యార్థులు ఆర్థిక సంబంధమైన వ్యవహారాలపై నిర్దిష్టమైన వైఖరి కలిగి ఉండాలన్నారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా॥జి. ధాత్రి మాట్లాడుతూ ఇంజనీరింగ్ వంటి టెక్నికల్ విద్యతో పాటు మేనేజ్ మెంట్ కోర్సులకు కూడా డిమాండ్ ఉందన్నారు. అకౌంట్స్, హెచ్‌ఆర్, మార్కెటింగ్, ఫైనాన్స్ రంగాల్లో మెరుగైన అవకాశాలు ఉన్నాయన్నారు. వైస్ ఛైర్మన్ శ్రీచైతన్య మాట్లాడుతూ సరైన ప్రణాళిక కలిగి ఉంటే అవకాశాలు వాటంతట అవే దరి చేరుతాయన్నారు. ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్ మాట్లాడుతూ తమ కళాశాలలో మేనేజ్‌మెంట్ కోర్సులకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించామన్నారు. కమ్యూనికేషన్ స్కిల్స్, సాఫ్ట్ స్కిల్స్‌పై ప్రత్యేక శిక్షణనిస్తూ టీమ్ లీడర్స్‌గా ఎదిగేందుకు తర్ఫీదునిస్తున్నామన్నారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థుల నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎంబిఏ విభాగాధిపతి డా॥పి. రామకృష్ణ, అకాడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, ఎవివి శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# బుకింగ్ యాప్‌పై రైతులకు అవగాహన తప్పనిసరి




**ప్రజాపక్షం/నేలకొండపల్లి:** రైతులకు బుకింగ్ యాప్ పై అవగాహన కలిగి ఉండాలని నేలకొండపల్లి మండల వ్యవసాయాధికారి యం. రాధ సూచించారు. మండలం లోని చెరువుమాధారం లో శనివారం రైతులకు అవగాహన సదస్సు ను నిర్వహించారు. బుకింగ్ యాప్ ఎలా చేసుకోవాలో రైతులకు వివరించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడారు. సాగు చేసిన పంటలకు సరిపడా యూరియా సకాలంలో అందించే లక్ష్యంతో ప్రభుత్వం యాప్ ను ప్రవేశపెట్టిందని అన్నారు. యూరియా బుకింగ్ యాప్ ను రాష్ట్ర వ్యాప్తంగా అమలు లోకి తెస్తుందని ఆమె తెలిపారు. రైతులు యాప్ ద్వారా యూరియా ను బుక్ చేసుకోవాలని సూచించారు. రైతులకు యూరియా బుకింగ్ చేసిన వెంటనే బుకింగ్ ఐడీ నెంబర్ అందుతుందని అన్నారు. ఐడీ నెంబర్ తో పాటు పాసు పుస్తకం, ఆధార్ కార్డు తీసుకుని మరుసటి రోజు లోపు డీలర్ వద్ద యూరియా కొనుగోలుచేయవచ్చునని అన్నారు. రైతులు ఈ అవకాశం ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల తీరుతో సింగరేణి సంస్థకు అప్రతిష్ట

**- అధికారుల తీరు మార్చుకోవాలి**
**- ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య**



**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** సింగరేణిలో రిటైర్డ్ అయిన కార్మికులకు లాభాల వాట, దీపావళి బోనస్ చెల్లించటానికి క్వార్టర్‌లు ఖాళీ చేయాలనటం అధికారులకు సరికాదని, వారి వ్యవహార శైలితో సింగరేణి సంస్థ అప్రతిష్ట పాలవుతుందని దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో విశ్రాంత కార్మికులు క్వార్టర్ ఖాళీ చేయకుంటే ఒక గ్రాట్యుటీ మాత్రమే నిలిపివేసేవారని అన్నారు. కానీ క్వార్టర్ ఖాళీ చేయాలనటం ఇదివరకెప్పుడూ లేదన్నారు. గృహాలు ఖాళీ చేస్తేనే లాభాల వాటా, దీపావళి బోనస్‌లు చెల్లిస్తామనటం విడ్డూరంగా ఉందన్నారు. సింగరేణి సంస్థ ప్రభుత్వానికి కోట్లకు కోట్లు ఇస్తుందన్నారు. విద్యుత్ సంస్థల నుండి సింగరేణికి రావలసిన వేల కోట్ల బకాయిలను వసూలు చేయకుండా అధికారులు తీవ్ర నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తున్నారని ఆరోపించారు. సింగరేణి సంస్థకు ఎలాంటి సంభంధం లేని జిల్లాలలో కోట్ల నిధులను ఖర్చుపెడుతున్నారని అన్నారు. సంస్థ అభివృద్ధికి తమ జీవితాలను ధారపోసిన కార్మికుల దగ్గరకు వచ్చేసరికి అనేక కొర్రీలు పెట్టడం సంస్థ మనుగడ దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికులు తమ కుటుంబాలతో ఆనవాయితీగా జరుపుకునే సింగరేణి అవతరణ దినోత్సవ వేడుకలకు నిధుల కొరతను సాకుగా చూపించి తక్కువ బడ్జెట్ కేటాయించారని, కొంతమంది అధికారులు కావాలనే ఉద్దేశ్యపూర్వకంగా కార్మికులను రెచ్చగొట్టే పద్ధతిని అవలంభిస్తున్నారని మండిపడ్డారు. సంస్థ భవిష్యత్‌ను నిర్వీర్యం చేయటానికి పూనుకొన్నారని దీనికి అధికారులు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఇలాంటి వ్యవహారశైలిని అధికారులు పూర్తిగా మానుకోవాలని హితవు పలికారు. లాభాల వాటా, దీపావళి బోనస్‌లు చెల్లించటానికి కార్మికులు క్వార్టర్‌లు ఖాళీచేయాలనటం సబబు కాదన్నారు. దీనిని పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. అధికారులు వెంటనే స్పంధించి విశ్రాంత కార్మికులకు లాభాల వాట, దీపావళి బోనస్‌లు చెల్లించాలని డిమాండ్ చేశారు.

# దక్షిణాది రాష్ట్రాల పట్ల కేంద్రం నిర్లక్ష్యం

**టీజేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శంకర్ రావు**



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** దక్షిణాది రాష్ట్రాల పట్ల కేంద్రం నిర్లక్ష్యం గా వ్యవహరిస్తుందని తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకర్ రావు ఆరోపించారు. మండలం లోని కొత్తకొత్తూరు లో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అన్ని రంగాలలో దక్షిణాది రాష్ట్రాల పట్ల సవతి తల్లి ప్రేమ వల్లిస్తుందని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లాలో మారుమూల గిరిజన గ్రామాలకు రవాణా సౌకర్యం కూడ కల్పించటం లేదని అన్నారు. కొత్తగూడెంకోవ్వూరు రైల్వే లైన్ నేటి వరకు పూర్తి చేయలేదని అగ్రహాం వ్యక్తం చేశారు. కొవ్వూరుభద్రాచలం రోడ్ 140 కి.మీ. నూతన బ్రాడ్ గేజ్ 20082010 బడ్జెట్ లో మంజూరైనప్పటికీ నిర్మాణంలో నిర్లక్ష్యం తగదని ప్రశ్నించారు. గిరిజన ప్రాంతాల పట్ల కేంద్ర పాలకులకు వున్న శ్రద్ధ అర్థమవుతుందని అన్నారు. పెండింగ్ రైల్వే లైన్ పూర్తి చేయాలనిసంబంధిత కేంద్ర మంత్రి తో పాటు, రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు లేఖలు వ్రాయటంతో పాటు క్షేత్ర స్థాయిలో ఆందోళనలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అదే విధంగా ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికలలో టీజేఎస్ మద్దతు తో విజయం సాధించిన నూతన సర్పంచ్ లకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సమస్యల పై టీజేఎస్ గ్రామాల వారీగా సర్వే నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ విలేకర్ల సమావేశంలో జిల్లా నాయకులు మాదాసు శ్రీనివాసరావు, బీ.రాజేందర్ నాయక్, తీగ రాములు, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.